


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ




సంపుటి-4 సంచిక-334 | హైదరాబాద్ | సంపాదకులు బి. అనిల్ కుమార్ | ఆదివారం 13, జులై 2025 | హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-

# ఉగ్ర గోదారి! పరుగులు

- భద్రచలం వద్ద పెరుగుతున్న నీటిమట్టం
- ఎగువ నుంచి పెద్ద ఎత్తున వరద ప్రవాహం
- ఇంద్రావతి, కాళేశ్వరం నుంచి భారీగా ఇన్‌ఫ్లో
- శబరిలోనూ పెరుగుతున్న వరద పోటు
- నేటి ఉదయం 41 అడుగులకు చేరిన ప్రవాహం
- 43 అడుగులకు చేరితే మొదటి ప్రమాద హెచ్చరిక
- ఇన్‌ఫ్లో తీరును పరిశీలిస్తున్న కేంద్ర జలవనరుల సంఘం
- హెచ్చరికలు జారీ చేసిన అధికారులు
- భద్రాచలం, కొత్తగూడెంలో కంట్రోల్ రూంలు
- అత్యవసర స్థితిలో కాంటాక్ట్ కోసం హెల్ప్ లైన్
- నిరంతరం పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్లు

ఎడిటర్ డా॥అనిల్ కుమార్

వానాకాలం వచ్చిందంటే అందరి చూపు భద్రాచలం వద్ద గోదావరి వరద పైనే ఉంటుంది. ప్రతి ఏడాది ఈ సమయంలో గోదావరికి వరద పోటెత్తుతుంది. ముఖ్యంగా ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరదతో గోదావరి నదీ పరివాహక ప్రాంతాలు ముంపునకు గురవుతాయి. చినుకు పడితే చాలు ఎటునుంచి ముంపొచ్చి ముంచేస్తుందోనని పరీవాహక ప్రాంతవాసులు ఆందోళన చెందుతారు. ఎగువనున్న ఇంద్రావతి, కాళేశ్వరం వైపు నుంచి వరద రావటంతో పాటు దిగువనున్న శబరి పోటెత్తితే వరద ముంచెత్తడం ఖాయం. ప్రస్తుతానికి హెచ్చరిక స్థాయిలో ప్రవాహం లేకపోయినా ఐదు దశాబ్దాల వరదల సరళిని పరిశీలిస్తే.. జులైలోనూ పలుసార్లు గోదావరి కల్లోలం సృష్టించిందని తెలుస్తోంది.





## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించుకుంటేనే అభివృద్ధి

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

అక్షర విజేత, హైదరాబాద్:

సమాఖ్య విధానంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం గౌరవించుకున్నప్పుడే రాష్ట్రాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఎస్. మహేంద్రదేవ్) ముఖ్యమంత్రిని జూబ్లీహిల్స్ నివాసంలో నేడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి కోసం చేపట్టిన, చేపడుతున్న వివిధ పథకాలు, ప్రాజెక్టులతో రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను ముఖ్యమంత్రి ఆయనకు వివరించారు. కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం సహకరించుకున్నప్పుడే రాష్ట్రాలు అభివృద్ధి చెంది తద్వారా దేశం పురోభివృద్ధి సాధిస్తుందని చెప్పారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించామని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు.

## ఆరోగ్యకరమైన మొక్కలు పెంచడం లక్ష్యంగా చర్యలు

# కట్టుకథలు




- పేదరికంపై ప్రభుత్వం
- నోట అసత్యాలు, అర్థ సత్యాలు
- ఆకలితో అలమటిస్తున్న పేదలు
- పోషకాహార లోపంతో అనారోగ్యాలు
- విద్య, ఆరోగ్య రంగాల్లో వెనుకంజ
- సంక్షేమానికి నిధులు
- కేటాయింపులో నిర్లక్ష్యం రక్షిత మంచినీరూ కరువే



## నియోజకవర్గాలకు వెళ్లేందుకు లక్షల్లో ఖర్చు..

### ఎంపీ జీతం సరిపోవట్లే : ఎంపీ కంగనా రనౌత్

అక్షర విజేత, హైదరాబాద్:

రాజకీయాల్లో నిజాయితీగా పనిచేసే ఎంపీలకు జీతం సరిపోదని ఎంపీ కంగనా రనౌత్ పేర్కొన్నారు. తమతో ఉండే సిబ్బందికి జీతాలు ఇచ్చిన తర్వాత ఎంపీలకు మిగిలేది అంతంతమాత్రమేనని తెలిపారు. ప్రజాప్రతినిధులు, పీఏలతో తమ నియోజకవర్గాలకు వాహనాల్లో వెళ్లేందుకు రూ.లక్షల్లో ఖర్చవుతుందని కంగనా పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఒక్కో ప్రదేశం 300-400 కి.మీ.ల దూరంలో ఉండటమే అందుకు కారణమన్నారు. కాబట్టి రాజకీయాలు ఖర్చుతో కూడుకున్నవని ఆమె ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. .దీనివల్ల ఎంపీలకు వచ్చే జీతం సరిపోవట్లేదన్నారు. అందుకే మరో ఉద్యోగం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే చాలామంది ఎంపీలకు వ్యాపారాలు ఉన్నా యని, మరికొందరు న్యాయవాదులుగా ఉన్నారని తెలిపారు. ఎంపీగా ఉంటే మరో ఉద్యోగం అవసరం అవుతుంది కాబట్టి ఆ పదవిని వృత్తిగా తీసుకోలేమన్నారు.

## తుది నివేదిక కోసం వేచి చూద్దాం

### పౌరవిమానయాన శాఖ మంత్రి

## రేవంత్ పాలనలో సేవ కంటే ప్రచారానికే ప్రాధాన్యం

### ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



## ఢిల్లీ భవన ప్రమాదం..ఇద్దరు మృతి



అక్షర విజేత, హైదరాబాద్:

ఈశాన్య ఢిల్లీలోని సీలంపూర్ ప్రాంతంలో శనివారం ఉదయం నాలుగు అంతస్తుల భవనం కూలిపోవడంతో ఇద్దరు మృతి చెందారు. ప్రస్తుతం ఈ ప్రమాద ఘటనలో నలుగురిని రక్షించి ఆస్పత్రికి తరలించగా.. శిథిలాల కింద మరికొందరు చిక్కుకున్నట్లు తెలుస్తోంది. శిథిలాలను తొలగిస్తే మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. ఎన్డీఆర్ఎఫ్, పౌర రక్షణ సిబ్బంది సంఘటనా స్థలంలో సహాయక చర్యలు చేపట్టారు.

# భద్రచలం వద్ద ఉగ్ర గోదారి! పరుగులు

**క్రమేణా పెరుగుతున్న నీటిమట్టం..**

జూన్? నుంచి గోదావరిలో జలకళ కనిపిస్తోంది. తీరంవెటం వర్షపాతం నమోదును చూసి నీటిమట్టం హెచ్చుతగ్గులకు గురవుతోంది. రెండ్రోజుల క్రితం 24 అడుగులు ఉండగా ఆ తర్వాత తగ్గుముఖం పట్టి 23అడుగులకు చేరింది. మళ్లీ కాళేశ్వరం వైపు నుంచి వరద తాకిడి ఎక్కువటంతో గురువారం రాత్రి 29 అడుగులకు నీటిమట్టం పెరిగింది. శుక్రవారం ఉదయం 8 గంటలకు 34 అడుగులు ఉండగా సాయంత్రం 4 గంటలకు 36.6 అడుగులకు చేరింది. శనివారం భద్రాచలం వద్ద గోదావరిలో నీటిమట్టం మరింత పెరుగుతూ.. ఉదయం 9 గంటలకు 40.9 అడుగులకు చేరింది. ఉదయం 10 గంటలకు 41 అడుగులకు నీటిమట్టం చేరుకుంది.

**నిలిచిన రాకపోకలు..**

విస్తా కాంప్లెక్స్? స్లూయాస్? నుంచి మురుగునీటిని మోటార్ల ద్వారా నదిలోకి తోడేందుకు కట్టపై పైపులు అమర్చారు. ఇటువైపు వాహనాల రాకపోకలను నిలిపేశారు. వరద ఉధ్ధృతి ఇంకొంత పెరుగుతుందని కేంద్ర జలసంఘం అంచనా. 43 అడుగులకు నీటిమట్టం చేరితే మొదటి ప్రమాదక హెచ్చరిక అమల్లోకి రానుంది. 48 అడుగులకు రెండో ప్రమాద హెచ్చరిక, 53 అడుగులకు మూడో ప్రమాద హెచ్చరిక జారీ అవుతుందని అన్నారు.

దుమ్ముగూడెం వద్ద 18 అడుగులు..

దుమ్ముగూడెం హెడ్?లాక్స్? వద్ద గోదావరి నటి నీటిమట్టం దాదాపు 18 అడుగులకు చేరుకుంది. సున్నంబట్టి ప్రధాన ఆనకట్ట వద్ద ఉధ్ధృతంగా వరదనీరు ప్రవహిస్తోంది. వరద నీరు దుమ్ముగూడెం మినీ హైడల్? ప్రాజెక్టుకు చుట్టుముట్టింది. పర్ణశాల వద్ద స్నానఘట్టాలు మునిగిపోయాయి. సీతవాగులో సీతమ్మవారి నార చీరల ప్రదేశం, స్వామివారి సింహాసనం, సీతమ్మ విగ్రహం నీటమునిగాయి. భద్రాచలం వద్ద గోదావరి వరద ఉధ్ధృతిని ఎస్పీ రోహిత్?రాజు పరిశీలించారు.

**ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి :**

చిన్నారులు, గర్భిణులు, వృద్ధులు, దివ్యాంగులను సురక్షితంగా ఉంచాలి.

నిత్యావసర సరకుల కొరత రాకుండా చూడాలి.

జీవాలను మెరక ప్రాంతాలకు తరలించాలి.

వరద ప్రమాదకరంగా ఉంటే పర్యాటకులు, భక్తులు నదిలోకి స్నానాలు ఆచరించకుండా చర్యలు తీసుకోవాలి.

అదే క్రమంలో బ్రిడ్జిపై సెల్ఫీలు దిగకుండా నిఘా పెంచాలి.

వరద ఉధ్ధృతి నేపథ్యంలో పునరావాస కేంద్రాలు, గజ ఈతగాళ్లు, ఎన్డీఆర్?ఎఫ్?, పడవలు బృందాలను సిద్ధంగా ఉంచుతారు.

**కంట్రోల్ రూం ఫోన్ నంబర్లు :**

భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం: 08743-232444, 93479 10737

ఐటీడీఏ కార్యాలయం: 79952 68352

కొత్తగూడెం కలెక్టరేట్: 08744-241950, 93929 19743

# కట్టుకథలు

ఎడిటర్ డా॥.అనిల్ కుమార్

దేశంలో 64.3 శాతం మంది ప్రజలుమరో మాటలో చెప్పాలంటే ప్రతి ముగ్గురు పౌరుల్లో ఒకరు ఏదో ఒక సామాజిక భద్రతా ప్రయోజనాన్ని పొందుతున్నారని ప్రభుత్వం విడుదల చేసిన డేటా చెబుతోంది. ప్రధాని నరేంద్ర మోడీ గత ఆదివారం తన మన్ కీ బాత్ ప్రసంగంలో ఇది కేవలం సంఖ్యకు సంబంధించిన విషయం కాదని, భారతదేశం తన పౌరులకు ఏ విధంగా మద్దతు ఇస్తోందో తెలియజేస్తోందని చెప్పారు. ప్రభుత్వ డేటా ప్రకారం దేశంలో 95 కోట్ల మందికి కనీసం ఒక సామాజిక భద్రతా పథకం వర్తిస్తోంది. 2015లో కేవలం 28 కోట్ల మందికి మాత్రమే ఈ పథకాల ద్వారా లబ్ది చేకూరిందని ఆ డేటా చెబుతోంది. కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ గత నెల 29న విడుదల చేసిన నివేదికలో ఈ విషయాలను ప్రస్తావించింది.

న్యూఢిల్లీ : పేదరిక నిర్మూలన సూచికకు సామాజిక భద్రతను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. 2015-16లో దేశ జనాభాలో 24.85 శాతం మంది పేదలు ఉండగా 2019-21 నాటికి వారి సంఖ్య 14.96 శాతానికి పడిపోయిందని నివేదిక తెలిపింది. అయితే నివేదిక చెబుతు న్నట్లు దేశంలో పేదరికం నిజంగా తగ్గిపోయిందా? అసలు పేదరికాన్ని ఎలా లెక్కిస్తారు? భారత్‌కు దారిద్య్ర రేఖ ఉన్నదా? దేశంలో నిజమైన పేదలు ఎవరు? ఈ విషయాలన్నింటినీ పరిశీలిస్తే ప్రభుత్వ నివేదికలో వాస్తవాలు, అర్థసత్యాలు, డాంబికాలు బయటపడతాయి.

**పాత డేటాతో తప్పుడు వాదనలు**

రోజుకు రూ.107 కంటే తక్కువ ఆదాయం పొందే వారిని పేదలుగా పరిగణిస్తున్నారు. గత పది సంవత్సరాల కాలంలో%ా%దినసరి ఆదాయం 2.15 డాలర్ల కంటే తక్కువగా ఉన్న 17.1 కోట్ల మంది నిరుపేదలను ఆ స్థితి నుండి బయటపడేశానని ప్రభుత్వం ఇటీవలే చెప్పుకొచ్చింది. తన వాదనకు మద్దతుగా ప్రపంచబ్యాంక్ నివేదికను చూపింది. అయితే ప్రపంచబ్యాంక్ గత నెలలో అంతర్జాతీయ దారిద్య్ర రేఖను సవరించింది. దీని ప్రకారం రోజుకు మూడు డాలర్ల కంటే తక్కువ ఆదాయం కలిగిన వారిని నిరుపేదలుగా గుర్తించాల్సి ఉంటుంది. అంతకుముందు అది 2.15 డాలర్లుగా ఉండేది. ఈ సవరణ కారణంగా ప్రపంచవ్యాప్తంగా నిరు నిరుపేదల సంఖ్య మరో 12.5 కోట్లు పెరిగింది. కానీ మోడీ ప్రభుత్వం మాత్రం ప్రపంచబ్యాంక్ పాత డేటానే ఉదహరిస్తూ పేదరికం తగ్గిపోయిందని సంతోషపడుతోంది. 'నూతన దారిద్య్ర రేఖ ప్రపంచవ్యాప్తంగా నిరు పేదల సంఖ్యను 22.6 కోట్లు పెంచి ఉండవచ్చు. అయితే భారత డేటా సవరణ ప్రకారం ప్రపంచంలో నిరు పేదల నికర పెరుగుదల కేవలం 12.5 కోట్లే' అని మంత్రిత్వ శాఖ నివేదిక చెప్పుకొచ్చింది.

**దారిద్య్ర రేఖే లేదు**

ఇక్కడ గమనించాల్సిన ముఖ్య విషయమేమంటే మన దేశంలో అందరికీ ఆమోదయోగ్యమైన దారిద్య్ర రేఖ అనేదే లేదు. గృహ వినియోగ వ్యయ సర్వేల ఆధారంగా పేదరికాన్ని అంచనా వేస్తున్నారు. 2011-12లో గ్రామీణ ప్రాంతాలలో దారిద్య్ర రేఖ నెలకు రూ.816 (తలసరి) ఉండగా పట్టణ ప్రాంతాలలో వెయ్యి రూపాయలుగా ఉంది. అప్పటి నుంచి ప్రజల జీవన స్థితిగతులు అనేక విధాలుగా మారిపోయాయి. జీవన వ్యయం కూడా పెరిగింది. అయితే ఇవి పేదల వినియోగంలో ఎలాంటి మార్పులు తీసుకురాలేదు. దారిద్య్ర రేఖను ద్రవ్యోల్బణం ఆధారంగా సవరిస్తారు. అయితే క్షేత్ర స్థాయిలో పేదరికం కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సంక్లిష్ట పరిస్థితులను విస్మరించినప్పుడు దానికి విలువే ఉండదు. ప్రభుత్వ నివేదిక ప్రకారం చూసుకున్నా దేశంలో ఇప్పటికీ సుమారు 21.6 కోట్ల పేదలు ఉన్నారు.

**సంక్షేమానికి పెరగని నిధులు**

దేశంలో వృద్ధులు, మహిళలు, చిన్నారులు, గర్భిణులు, దివ్యాంగుల కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల రూపంలో 64.3 శాతం మందికి సామాజిక భద్రత లభిస్తున్న మాట నిజమే. అయితే విద్య, ఆరోగ్యం, సామాజిక రక్షణ వంటి అత్యవసర సేవలపై ప్రభుత్వం చేస్తున్న ఖర్చు గత పది సంవత్సరాల కాలంలో పెరిగింది లేదు. కోవిడ్ సమయంలో మాత్రం కొంత హెచ్చుతగ్గులు నమోదైనప్పటికీ సంక్షేమ పథకాలపై గత రెండు దశాబ్దాలుగా చేస్తున్న వ్యయం ఎదుగూ బొదుగూ లేకుండా అలాగే ఉండిపోయింది. కానీ ప్రభుత్వం మాత్రం గొప్పలు చెప్పుకుంటూనే ఉంది. దేశంలోని 84.75 శాతం మందికి ల్యాండ్‌లైన్ లేదా మొబైల్ ఫోన్ ఉన్నదని మంత్రిత్వ శాఖ నివేదిక తెలిపింది. 2024 నాటికి 99.06 శాతం మందికి కనీసం 4జీ నెట్‌వర్క్ ఉన్నదని కూడా చెప్పింది. అయితే పేదరికం తగ్గిపోయిందనడానికి ఇది సంకేతమా అంటే అదేమీ కాదని చక్రవర్తి చెప్పారు.

**తాగునీటికీ కటకటే**

నివేదిక ప్రకారం 2021-22 నాటికి దేశంలో ప్రతి వెయ్యి మందికి ఒక వైద్యుడు, లక్ష మందికి ఒక సైక్రియాట్రిస్ట్ కూడా లేరు. లక్ష మందికి 14 మంది సర్జన్లు మాత్రమే ఉన్నారు. అందరికీ నాణ్యమైన విద్యను అందించే విషయంలో కూడా భారత్ వెనుకబడే ఉంది. భాష, గణితంలో కనీస పరిజ్ఞానం కలిగిన విద్యర్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతోంది. దేశంలో పైపుల ద్వారా సురక్షిత నీటి సరఫరా మెరుగుపడినప్పటికీ గ్రామీణ జనాభాలో 20 శాతం మంది, పట్టణ జనాభాలో 25 శాతం మందికి నేటికీ సురక్షితమైన, చాలినంత తాగునీరు అందుబాటులో లేదు.

**ఆకలి సూచీలో 'సీరియస్' కేటగిరీ**

పేదరికం అనేది మోడీ ప్రభుత్వ ప్రాధాన్యతాంశాలలో లేదని రాజకీయ ఆర్థికవేత్త, కాలమిస్ట్ అనింద్యో చక్రవర్తి తెలిపారు. అయితే పేదలకు ఆహార ధాన్యాల పంపిణీ అనేది రాజకీయ ప్రాధాన్యత కలిగిన అంశమని ఆయన గుర్తించారని, అందుకే ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన పథకాన్ని పొడిగించారని ఆయన చెప్పారు. గత సంవత్సరం ఆగస్ట్ నాటికి ఈ పథకం కింద 80 కోట్లకు పైగా పేదలు లబ్దిదారులుగా ఉన్నారని వివరించారు. గత సంవత్సరం విడుదలైన అంతర్జాతీయ ఆకలి సూచికలో భారత్ 105వ స్థానంలో (మొత్తం దేశాలు 127) నిలిచిన విషయాన్ని ఇక్కడ గమనంలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ సూచిక భారత్‌ను 27.3 స్కోరుతో 'సీరియస్' కేటగిరీలో ఉంచింది. భారత జనాభాలో 13.7 శాతం మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారని, ఐదేండ్లలోపు వయసున్న పిల్లల్లో 35.5 శాతం మంది కుంగుబాటుకు గురవుతున్నారని ఆ సూచిక ఎత్తిచూపింది. అయితే ఈ గణాంకాలను మోడీ ప్రభుత్వం తోసిపుచ్చింది.

# ఆయిల్ ఫామ్ సాగు మంచి లాభదాయకం

## డిసిసిబి డైరెక్టర్ మల్లి బాబు యాదవ్, ఉధ్యాన పట్టు పరిశ్రమ డైరెక్టర్ ముత్యాలు




అక్షర విజేత కామేపల్లి:-

ఆయిల్ ఫామ్ తోటలు సాగు లాభదాయకమని, ఎంతో మేలు చేస్తుందని, పంటలను ప్రోత్సహించే భాగంగా తెలంగాణ ప్రభుత్వం 80% సబ్సిడీతో మొక్కలను సరఫరా చేస్తుందని, సాగుకు సంబంధించి డ్రిప్ పరికరాలను రాయితీపై సరఫరా చేస్తుందని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, పట్టు ఉద్యాన పరిశ్రమ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ముత్యాలు, ఉద్యాన శాఖా ధికారి ఆకుల వేణు, జంగారెడ్డిగూడెం గూడెం కు చెందిన పామాయిలు సాగు ప్రముఖ రైతు గొర్రె శేఖర్ బాబుతెలిపారు.

కామేపల్లి మండలం, పండితాపురం గ్రామంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కు సంబందించిన వ్యవసాయ భూమిలో "ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ ప్రోగ్రాం " క్రింద ఆయిల్ ఫామ్ మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూనెల వాడకం విపరీతంగా ఉందని, దానిలో పామాయిలు ఎక్కువగా వాడుతున్నారని, దేశంలో కోటి ఎకరాలలో పంటల సాగు అవసరమని, కానీ కేవలం 7 లక్షల ఎకరాల్లో మాత్రమే ఇప్పటివరకు సాగు అవుతుందని, ఇంకా 93 లక్షల ఎకరాల్లో పంటలు పండించినా సరిపోదని, 70 శాతం నూనెలు ఇతర దేశాల నుండి దిగుబతి చేసుకోవాల్సిన అవసరం వచ్చిందని, మన తెలంగాణలో దాదాపు రెండున్నర లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ ఫామ్ సాగు జరుగుతుందని, సంప్రదాయ పంటలు కాకుండా కూరగాయలు పండ్లు మల్బరీ సాగు లాంటి పంటలను తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సహిస్తుందని, మన రాష్ట్రంలో 30 ఆయిల్ ఫాం ఫ్యాక్టరీలు ఉన్నాయని, ఎకరానికి సంవత్సరానికి రెండు లక్షల రూపాయల ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రాంతంలో ఆయిల్ ఫామ్ సాగు అభివృద్ధి చేయడానికి, రైతులకు ఏది లాభం అనుకుంటే, దానిని అభివృద్ధి చేయడానికి తమ వంతు కృషి చేస్తామని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారులు ఆకుల వేణు, ఏఈఓ తారా దేవి, ఆయిల్ పెడ్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రావణి, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు తెలిపారు. కామేపల్లి మండలం, పండితాపురం గ్రామంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కు సంబందించిన వ్యవసాయ భూమిలో "ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్ ప్రోగ్రాం " క్రింద ఆయిల్ ఫామ్ మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూనెల వాడకం విపరీతంగా ఉందని, దానిలో పామాయిలు ఎక్కువగా వాడుతున్నారని, దేశంలో కోటి ఎకరాలలో పంటల సాగు అవసరమని, కానీ కేవలం 7 లక్షల ఎకరాల్లో మాత్రమే ఇప్పటివరకు సాగు అవుతుందని, ఇంకా 93 లక్షల ఎకరాల్లో పంటలు పండించినా సరిపోదని, 70 శాతం నూనెలు ఇతర దేశాల నుండి దిగుబతి చేసుకోవాల్సిన అవసరం వచ్చిందని, మన తెలంగాణలో దాదాపు రెండున్నర లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ ఫామ్ సాగు జరుగుతుందని, సంప్రదాయ పంటలు కాకుండా కూరగాయలు పండ్లు మల్బరీ సాగు లాంటి పంటలను తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సహిస్తుందని, మన రాష్ట్రంలో 30 ఆయిల్ ఫాం ఫ్యాక్టరీలు ఉన్నాయని, ఎకరానికి సంవత్సరానికి రెండు లక్షల రూపాయల ఆదాయం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రాంతంలో ఆయిల్ ఫామ్ సాగు అభివృద్ధి చేయడానికి, రైతులకు ఏది లాభం అనుకుంటే, దానిని అభివృద్ధి చేయడానికి తమ వంతు కృషి చేస్తామని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ తారా దేవి, ఆయిల్ పెడ్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రావణి, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గాలకు వెళ్లేందుకు లక్షల్లో ఖర్చు..

తాను రాజకీయ జీవి తాన్ని పూర్తిగా ఆస్వాదించలేకపోతున్నానని ఇటీవల కంగనా పేర్కొన్నారు. ప్రజలు తన వద్దకు పంచాయతీ స్థాయి సమస్యలను కూడా తీసుకొస్తున్నారని.. 'మీ సొంత డబ్బును ఉపయో గించి సమస్యను పరిష్కరించండి' అని అంటున్నారని ఆమె అసహనం వ్యక్తంచేశారు.కాగా, ఇటీవల హిమచల్ ప్రదేశ్ రాష్ట్రాన్ని భారీ వర్షాలు ముంచెత్తాయి. దీంతో కంగనా ఎంపీ నియోజవర్గం మండి వరదలతో జలదిగ్భందమైంది. భారీ వరదలకు రోడ్లు, ప్రజల నివాసాలు, వంతెనలు కొట్టుకుపోయాయి. కొండచరియలు విరిగిపడి పలువురు మృతి చెందారు. అయితే ఆపద సమయంలో తన నియోజకవర్గ ప్రజలను పరామర్శించడంలో ఎంపీ కంగనా తీవ్ర జాప్యం చేసింది. దీంతో ఆమె తీరుతో ప్రతిపక్షాలతో పాటు ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. ప్రజల ఆగ్రహంతో తెరుకున్న కంగానా..ఎట్టకేలకు వరదలతో అతలాకుతలమైన తన ఎంపీ నియోజకవర్గమైన మండిని సందర్శించింది.

# రేవంత్ పాలనలో సేవ కంటే ప్రచారానికే ప్రాధాన్యం

అక్షర విజేత, హైదరాబాద్:

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సేవ చేయడం కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని ఆరోపించారు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి తరచూ వెళ్లే వ్యక్తిగా, రాష్ట్రానికి తక్కువ సమయాన్ని కేటాయిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు అమ్మాయిలకు స్కూటీలు, పెళ్లికి లక్ష రూపాయల నగదు, తులం బంగారం ఇస్తామని చేసిన హామీల్లో ఏ ఒక్కదాన్ని కూడా ఈ ప్రభుత్వం నెరవేర్చలేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గృహలక్ష్మి పథకాన్ని వెంటనే ప్రారంభించాలంటూ రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం కాకునూర్ గ్రామంలో కవిత పోస్ట్ కార్డు ఉద్యమాన్ని నేడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉండేది తక్కువని.. ఢిల్లీలోనే ఎక్కువగా ఉంటారని వ్యాఖ్యలు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీలు మొత్తం కాంగ్రెస్ కార్యకర్తలతోనే నిండి ఉన్నాయని ఆరోపించారు. సీఎం సొంత జిల్లా అయిన మహబూబ్ నగర్‌లో అంబులెన్సులకు డీజిల్ లేక అస్తవ్యస్త పరిస్థితులు నెలకొన్నాయని మండిపడ్డారు.రేషన్ షాపుల్లో పంపిణీ చేస్తున్న సన్న బియ్యంలో 50 శాతం వరకు నాణ్యతలేని దొడ్డుబియ్యమే ఉండటం దారుణమని వ్యాఖ్యానించిన ఆమె, దీనిని ఆధారాలతో నిరూపిస్తామని చెప్పారు. మరోవైపు ఉచిత బస్సు ప్రయాణాల పేరుతో గ్రామాలకు వెళ్లే బస్సులను తక్కువ చేశారని, ఫ్రీ పథకాలు అందిస్తామనే చెప్పి సేవలు కట్ చేసిన దారుణ పాలన ఇది అని విమర్శించారు. ఇప్పటికే ఈ ప్రభుత్వం రెండు లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిందని కూడా ఆమె ఆరోపించారు. ఇది పనిచేసే ప్రభుత్వం కాదని అంటూ ప్రజలే వెంటే ఉండి పని చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని హేళన చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓటేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఢిల్లీ భవన ప్రమాదం..ఇద్దరు మృతి

దేశ రాజధాని నార్త్ ఈస్ట్ ఢిల్లీలోని జనతా మజ్దూర్ కాలనీలో నాలుగు అంతస్తుల భవనం ఒక్కసారిగా కూప్పకూలిన విషయం తెలిసిందే. 8 మందికి తీవ్ర గాయాలైయ్యాయి. వారిలో 14 నెలల శిశువుతోపాటు బాధితులను అగ్నిమాపక సిబ్బంది, రెస్క్యూ టీమ్ సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. తీవ్ర గాయాలైన వారిని చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. మరోవైపు ఉన్నతాధికారులు సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు.ప్రమాదంలో గాయపడిన బాధితుల వివరాలను అధికారులు వెల్లడించారు. పర్వేజ్ (32),నవేద్(19), సిజా(21), దీప(56), గోవింద్(60),రవి కశ్యప్ (27), జ్యోతి (27), 14 నెలల అహ్మద్‌గా గుర్తించారు. గాయపడిన శిశువు తప్ప మిగతా వారందరినీ జగ్ ప్రవేశ్ చంద్ర (జెపిసి) ఆసుపత్రికి , శిశువు జిటిబి ఆసుపత్రికి తరలించారు.

# తుది నివేదిక కోసం వేచి చూద్దాం పౌరవిమానయాన శాఖ మంత్రి




అక్షర విజేత, హైదరాబాద్:

నివేదికపై పౌరవిమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు శనివారం స్పందించారు. దీనిపై ఇప్పుడే ఏలాంటి నిర్ధారణకు రాకూడదని చెప్పారు. ప్రపంచంలోనే అత్యుత్తమ పైలట్లు, సిబ్బంది ఉన్నారని తాను నమ్ముతున్నానని, దేశంలో పైలట్లు, సిబ్బంది చేస్తున్న అన్ని ప్రయత్నాలను అభినందిస్తున్నానని చెప్పారు. వారే పౌర విమానయానానికి వెన్నెముక అని చెప్పారు. కాబట్టి మనం ఇప్పుడే ఏ నిర్ణయానికి రాకుండా, తుది నివేదిక కోసం వేచి చూద్దామని విశాఖపట్నంలో విలేకరులతో అన్నారు.గత నెలలో జరిగిన అహ్మదాబాద్-లండన్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదికను వెల్లడించిన విషయం తెలిసిందే. ఫ్యూయల్ కంట్రోల్ స్విచ్‌లు ఆఫ్ కావడంతో, ఇంజన్లకు ఇంధన సరఫరా నిలిచిపోయినట్లు తేలింది. అయితే, ఇలా ఎందుకు జరిగిందనే దానిపై మరింత లోతుగా దర్యాప్తు చేయాల్సి ఉందని నివేదికలో పేర్కొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించుకుంటేనే అభివృద్ధి

"రాష్ట్రంలో పారిశ్రామిక రంగంతో పాటు సేవల రంగం అభివృద్ధి కోసం పలు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు ఆవలివైపున రీజినల్ రింగ్ రోడ్డు నిర్మిస్తామని చెప్పారు రేవంత్. . ఔటర్ రింగ్ రోడ్డుకు రీజినల్ రింగ్ రోడ్డుతో అనుసంధానం చేస్తూ రేడియల్ రోడ్లను ప్రతిపాదించామని మౌలిక సదుపాయాల కల్పనపై వివరాలు తెలిపారు.తెలంగాణ అధిక వడ్డీలకు తీసుకున్న రుణాలపైన ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. అధిక శాతం వడ్డీల కారణంగా తిరిగి చెల్లింపులు భారంగా మారి రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతోందన్నారు. వడ్డీలు చెల్లించడం కోసమే రాష్ట్ర ఆదాయం ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు.. అధిక వడ్డీకి తీసుకున్న రుణాలపైన వడ్డీ తగ్గించుకోవటానికి ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా పాల్గొన్నారు.

# డ్రగ్స్ సంస్కృతిని ఉక్కుపాదంతో అణచివేయాలి

## రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి**

డ్రగ్స్ సంస్కృతిని సహించకుండా ఉక్కు పాదంతో అణిచివేయాలనిరాష్ట్ర ప్రొబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు.

శనివారం వికారాబాద్ పట్టణ కేంద్రంలో ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ను శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, శాసనసభ్యులు కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లతో కలిసి మంత్రి జూపల్లి రామకృష్ణారావు ప్రారంభోత్సవం గావించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయితో పాటు ఇతర మాదకద్రవ్యాలను సరఫరా చేస్తున్న వారిని గుర్తించి కేసుల నమోదుతో కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందన్నారు. మాదక ద్రవ్యాలు ఎక్కడి నుండి సరఫరా అవుతుందనే విషయాన్ని పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్లక్ష్య వైఖరిని విడనాడి ఉమ్మడిగా కార్యాచరణ బద్ధంగా నిఘా పెట్టాలని మంత్రి సూచించారు. అవసరం అనుకుంటే ఇతర రాష్ట్రాల సహకారం కూడా తీసుకోవాలని మంత్రి సూచించారు.

రాష్ట్ర వ్యాప్తంగా నిధులను కేటాయించి చెరువు కట్టల మీద, గుట్టల పైన, కాలువల పక్కన ఈత, తాటి, ఖజూరా వంటి చెట్లను పెంచేందుకు ప్రోత్సహించాలని మంత్రి తెలిపారు. ప్రతి గ్రామంలో మీసం 5 ఎకరాల్లో చెట్లను నాటేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. హైదరాబాదుకు అతి సమీపంలో ఉన్న ఈ ప్రాంతం నుండి నీరా, కల్లును ఎగుమతి చేసే విధంగా ఎదగాలని మంత్రి తెలిపారు.కల్లు సేవించి మరణించిన సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి తెలిపారు. కల్తీ కల్లు మూలంగా కూలి నాలి చేసుకుని పొట్ట నింపుకుంటున్న పేదలు బలి కాకూడదని మంత్రి తెలిపారు. కల్తీ కల్లు విక్రయానికి పాల్పడుతున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని మంత్రి తెలిపారు.శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ,గౌడ్ అన్నల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు.రాష్ట్రంలోని ప్రభుత్వ భూముల్లో ఈత,తాటి వనాలను పెంచేందుకు ప్రభుత్వం యోచిస్తున్నట్లు ఆయన తెలిపారు.

శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ,ప్రజలకు హాని కలిగించే సంఘటనపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అద్దె భవనాల్లో కార్యాలయాలు నిర్వహించకుండా ఉండేదుగాను ఎక్సైజ్ శాఖకు అది నూతన పోతున్న భవనాలను నిర్మించుకోవడం శుభ సూచికమని ఆయన అన్నారు.కల్తీ కల్లు, మాదకద్రవ్యాల నివారణకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు.చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ,సమాజ నాశనానికి డ్రగ్స్ ఎంతో కీడును కలిగిస్తున్నాయన్నారు.పల్లెల్లో కూడా డ్రగ్స్ వ్యాపిస్తున్నాయని వాటిని అరికట్టేందుకు అధికారులు ప్రత్యేక నిఘా ఉంచాలని ఆయన తెలిపారు. అదేవిధంగా రిసార్ట్ లపై ప్రత్యేక దృష్టి సారించి డ్రగ్స్ నివారణకు అధికారుల కృషి చేయాలి అన్నారు.ముందుగా కార్యాలయ ఆవరణలో మంత్రి, సభాపతి, అధికారులతో కలిసి ఈత మొక్కలను నాటి నీరు పోశారు.ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ దశరథ్, సూపరింటెండెంట్ విజయ భాస్కర్, అదనపు కలెక్టర్ ఎం సుధీర్, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్డీవో వాసు చంద్ర, తాసిల్దార్ లక్ష్మీనారాయణ, ఎక్సైజ్ శాఖ సర్కిల్, సబ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య పట్టణ సంఘ నూతన అధ్యక్షులను అభినందించిన - అర్బన్ ఎమ్మెల్యే



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

ఆర్యవైశ్య పట్టణ సంఘం నూతన అధ్యక్షునిగా ఘన విజయం సాధించిన ధన్ పాల్ శ్రీనివాస్ గుప్తా అనుబంధ సంఘాల నూతన అధ్యక్షులతో కలిసి అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ సుభాష్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘంలో గెలుపు అంటూ సామాజికంగా మీ బాధ్యతను మరింత పెంచిందని వారికి సూచించారు. గెలువడమే కాకుండా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేసి సంఘ అభివృద్ధికి పాటు, ఆర్యవైశ్య సమాజ అభివృద్ధికి కృషి చేసి సమాజ సేవకు తోడ్పడాలని సూచించారు. అనంతరం ఆర్యవైశ్య పట్టణ సంఘ అధ్యక్షులు ధన్ పాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యర్థులు ఎన్ని ప్రలోభాలు పెట్టిన, ఎన్ని కుట్రలు చేసిన చివరికి ధర్మమే గెలిసిందన్నారు. ఈ గెలుపు తన ఒక్కరిది కాదని తన గెలుపులో కీలకంగా వ్యవహరించిన సంఘం పెద్దలు తనకు ఓటు వేసిన ప్రతి ఒక్కరి విజయంగా పేర్కొన్నారు. వారందరికీ పేరు, పేరున కృతజ్ఞతలు తెలిపారు. తన పైన నమ్మకంతో భారీ విజయాన్ని కట్టబెట్టిన ఆర్యవైశ్యుల నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా సంఘ అభివృద్ధికి ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి కృషి చేస్తాని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఇంగు శివప్రసాద్, పాల్థి రవికుమార్, ఇల్లందుల సుధాకర్, లిఖిత్, వివేకానంద, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కో-లీవింగ్ హాస్టల్స్ పై చర్యలు తీసుకోవాలి

**ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజుకి బీజేవైఎం నేతల ఫిర్యాదు.**

**దర్యాప్తు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్న ఏసిపి రాజు.**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

ఆదిభట్ల పరిధిలో గల హాస్టల్స్ లో విష సంస్కృతిని ప్రోత్సహించే లాగా కో-లీవింగ్ పద్ధతి పెట్టడం వలన ఆదిభట్ల ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాలలో అసాంఘిక కార్యకలాపాలు, యువత చెడిపోయే అవకాశం ఉందని, అలాంటి హాస్టల్స్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజుకి శనివారం ఫిర్యాదు చేయడం జరిగింది. ఏసిపి స్పందిస్తూ ఈ విషయంపై దర్యాప్తు చేసి వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని బిజెపి నాయకులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్, బీజేపీ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు గోదల శేఖర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆడెపు రాఘవేంద్ర, బీజేవైఎం ఆదిభట్ల అధ్యక్షులు వినయ్, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బీరప్ప, బీజేవైఎం జిల్లా కార్యదర్శి విజయ్ రజక్, బీజేవైఎం జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ శశిధర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లుపై సంబరాలు

**ప్రముఖుల చిత్రపటాలకు పాలాభిషేకం..**

**సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం...**

**రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి...**

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు**





**అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి**

కోరుట్ల పట్టణ కొత్త బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు కేబినెట్ ఆమోదం తెలిపినందుకు కోరుట్ల పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం సోనియా గాంధీ రాహుల్ గాంధీ మల్లికార్జున కార్గే రేవంత్ రెడ్డి భట్టి విక్రమార్క మహేష్ కుమార్ గౌడ్ పొన్నం ప్రభాకర్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని గత ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు క్యాబినెట్ ఆమోదం పొందడం శుభసూచకమన్నారు రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ కృషివల్లే ఇది సాధ్యపడిందని ఇందుకు సహకరించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజా ప్రభుత్వమని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ నూతన రేషన్ కార్డుల మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు 9 రోజుల వ్యవధిలోనే తొమ్మిది కోట్ల రైతుబంధు వేయడం జరిగిందన్నారు అలాగే దేశంలో ఎక్కడా లేనివిధంగా 21 వేల కోట్ల రైతు రుణమాఫీ కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిందన్నారు గత కాంగ్రెస్ ప్రభుత్వంలో వచ్చిన ఇందిరమ్మ ఇండ్లే తప్ప గడచిన పది సంవత్సరాల్లో ఇంత పెద్ద మొత్తంలో ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్లీ కోరుట్ల నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ప్రోసిడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగారావు తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీంద్ర నాయక్**



**అక్షర విజేత,గణపురం**

గణపురం మండల కేంద్రం డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీంద్ర నాయక్ ను భూపాలపల్లి జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు బూరుగు రవి కలిసి డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీంద్ర నాయక్ ను సన్మానించినారు.రాష్ట్రంలో ఉన్న హెల్త్ అసిస్టెంట్ లు ఫార్మసిస్టులను ల్యాబ్ టెక్నీషియన్లను రెగ్యులర్ అయిన వారందరినీ సర్వీస్ రెగ్యులరైజేషన్ గురించికాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలనిసకాలంలో జీతాలు ఇవ్వాలని కోరుకుంటూ మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు బూరుగు రవి ,టీఎన్జీవో జిల్లా కార్యదర్శి దశరథ రామారావు, మురళీధర్ రెడ్డి, టి సత్యనారాయణ , శ్రీదేవి, జమాలుద్దీన్ ,హెల్త్ అసిస్టెంట్లు కాపర్తి రాజు,పరమేశ్వర్, గోపి, సుధీర్, సతీష్, వేణు, ల్యాబ్ టెక్నీషియన్ రజిత పాల్గొన్నారు.

# ఎరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో టీజీఎస్ డబ్ల్యూ అర్ఎస్జేసీ గర్ల్స్ హాస్టల్‌లో కిచెన్, ఫుడ్, స్టోర్ రూమ్ తనిఖీ

**అక్షర విజేత, చొప్పదండి**



తెలంగాణ సోషల్ వెల్ఫేర్ జేసీ గర్ల్స్ హాస్టల్ లో చొప్పదండి పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ స్వాతి తో మాట్లాడి ఫుడ్, కాస్మొటిక్ చార్జెస్,డ్రింకింగ్ వాటర్,బుక్స్, నూతనంగా వచ్చిన 6 క్లాస్ విద్యార్థులకు ట్రంకు పెట్టెలు మరియు నోట్ బుక్స్ త్వరగా అంది ఇవ్వాలని ప్రిన్సిపాల్ మేడం ను అడిగారు,అడిగి నేరుగా చెక్ చేశారు. పిల్లలు ఎలా ఉన్నారని వారిని అడిగి తెలుసుకుంటూ వారికి కావాల్సిన లోటు బాట్లను పరిష్కారానికి సహకరిస్తామని వారికి ప్రతిరోజు ఫుడ్ మెనూ ఎలా ఉంది మార్నింగ్ టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనం పెడుతున్నారు పిల్లలను అడిగి తెలుసుకున్నారు.అలాగే కమిటీ నెంబర్ కూడా కిచెన్, రైస్ బ్యాగ్ లను, కిచెన్ స్టోర్ రూమ్,డ్రింకింగ్ వాటర్, పిల్లలకు గీజర్ ఎలా ఉన్నాయా అని పరిశీలించారు తదనంతరం. సెకండ్ శనివారం రోజున పిల్లల తో పాటు పేరెంట్స్ కమిటీ బాడ్ మెంబర్స్ కూడా భోజనం చేస్తూ పిల్లలతో భోజనం చేస్తూ ఉంటే చాలా ఆనందంగా అనిపిస్తుంది అని వ్యక్తం చేస్తూ.అలాగే ఇంకా ఫుడ్ మెనూ ప్రకారం వంట రుచిగా చేయాలని ప్రిన్సిపాల్ స్వాతి ని కోరారు.

ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ సంబోజి సునీల్,

పాముల రమణ,బి రాజేష్,జనరల్ సెక్రెటరీ జావాజీ దేవేందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చిర్ర తిరుపతి, అనిల్, రాజు,మ్యాదరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు హర్షణీయం



అక్షర విజేత,గణపురం:

గణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ క్యాబినెట్ మీటింగ్ లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రి మండలికి కృతజ్ఞత తెలుపుతూ సామాజిక న్యాయం తోనే అభివృద్ధి సాధ్య మని బలహీన వర్గాల హక్కుల కోసం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నందుకు గణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేయడంజరిగింది. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వైద్యనాథ్ మరణం చాలా బాధాకరం

**బిజెపి పార్టీ నాయకుడు వైద్యనాథ్ అంత్యక్రియలకు హాజరైన ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

చేవెళ్ళ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ధారూర్ మండలం లోని అంపల్లి గ్రామానికి కర సేవకులు,ధారూర్ మండల బీజేపీ సీనియర్ నాయకులు అంపల్లి వైద్యనాథం అంతిక్రియల్లో పాల్గొని,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపినారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, వైద్యనాథ్ మరణం బీజేపీ పార్టీకి తీరని లోటు అని ఎల్లప్పుడూ వైద్యనాథ్ కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఆయన వెంట బిజెపి అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు ,మాజీ జిల్లా అధ్యక్షులు మాదవ రెడ్డి ,రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు కర్ణం ప్రహ్లాద్ రావు ,శివ రాజ్ , శ్రీధర్ రెడ్డి ,నరోత్తమ్ రెడ్డి ,నరేందర్ రెడ్డి ,పాండు గౌడ్ ,బిజెపి దారూర్ మండల అధ్యక్షుడు రాజ్ నాయక్ , రమేశ్ ,రాజేందర్ గౌడ్ ,బసవ లింగం ,గ్రామ మాజీ సర్పంచ్ బాబయ్య , గ్రామ నాయకులు ,ఇతర పార్టీల నేతలు ఉన్నారు.

## తుక్కుగూడ ద మాస్టర్ మైండ్స్ స్కూల్ లో ఘనంగా బోనాల ఉత్సవాలు

**బోనమెత్తిన విద్యార్థులు ఉపాధ్యాయులు**
**పోతరాజు వేషధారణలో నృత్యాలతో అలరించిన చిన్నారులు**




అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీలో ద మాస్టర్ మైండ్ స్కూల్ లో తమ పిల్లల టాలెంట్ చూసి ఆనందం వ్యక్తం చేసిన తల్లితండ్రులు, బోనాల జాతర మహోత్సవంల మారిన పాఠశాల ప్రాంగణం,కార్యక్రమంలో పాల్గొన్న ద మాస్టర్ మైండ్స్ ప్రిన్సిపల్ భాస్కర్ రాథోడ్, మహేశ్వరం నేటితరం విజేందర్ తుక్కుగూడ మున్సిపల్ కేంద్రంలోని ద మాస్టర్ మైండ్స్ స్కూల్ లో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అనేకమంది విద్యార్థులు వివిధ కళారూపాలలో అలరించి నృత్యం చేశారు. చిన్నారులు పోతరాజు వేశాలలో అలరించారు. అది చూసి వారి తల్లితండ్రులు ఆనందంతో మురిసిపోయారు. చదువుతో పాటు విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు కూడా ఎంతో తోడ్పడుతాయని పాఠశాల ప్రిన్సిపల్ భాస్కర్ రాథోడ్ తెలిపారు. తద్వారా విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనూ కాకుండా ఉంటారని చదువుతో పాటు ఇతర రంగాలలో కూడా రాణించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడం కోసం తోడ్పడుతాయన్నారు. మాస్టర్ మైండ్ పాఠశాలలో విద్యార్థులు అనేక కార్యక్రమలలో వారి సంపూర్ణ వికాసానికి ఉపయోగపడుతాయని ఆయన వివరించారు. అనంతరం మహంకాళీ అమ్మ వారికి బోనాలను సమర్పించి నైవేద్యం పెట్టారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,తల్లితండ్రులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బహుళార్థక సాధక కేంద్ర భవన నిర్మాణం వలన చెంచు కాలనీ అభివృద్ధి

**రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**





అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

చెంచు కాలనీ వాసుల నిమిత్తం బహుళార్థక సాధక కేంద్ర భవనం నిర్మాణం చేస్తున్నట్లు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. శనివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని అనంతగిరిపల్లి చెంచు కాలనీలో ప్రధానమంత్రి జన్మాన్ పథకం కింద నిర్మించే బహుళార్థక సాధక కేంద్రం (మల్టీ పర్పస్ సెంటర్) భవన నిర్మాణానికి రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, చెంచు కాలనీ వాసుల వివిధ అవసరాల నిమిత్తం 60 లక్షల వ్యయంతో బహుళార్థక సాధక కేంద్రం భవనాన్ని నిర్మించడం జరుగుతుందన్నారు. భవన నిర్మాణంతో చెంచు కాలనీ వాసులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. భవన ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి, ఆర్డీవో వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి, డిసిసిపి డైరెక్టర్ కిషన్ నాయక్,మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, మాజీ జెడ్పిటిసిలు మహిపాల్ రెడ్డి, ముత్తాహార్ షరీఫ్, వెంకట్ రెడ్డి, రెడ్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మాణిక్ భవన్ పాఠశాలలో అంబరాన్నంటిన పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవం

**ముఖ్య అతిథిగా పూర్వ విద్యార్థి**
**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా**





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

మాణిక్ భవన్ పాఠశాల పదో తరగతి (1972-73) పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ వేడుకలు మాణిక్ భవన్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా, పూర్వ విద్యార్థిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొని తాను పూర్వ విద్యార్థిగా ఈ పాఠశాలలో చదవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించి చిన్ననాటి మిత్రులను ఒక్కదగ్గరికి చేర్చిన ఆర్గనైజషన్ కమిటీని ముందుగా అభినందించారు. గోల్డెన్ జూబ్లీలో మిత్రులందరి కలయిక చూసి తన బాల్యపు రోజులను గుర్తు చేసుకున్నారు. 50 సంవత్సరాల నాటి విద్యారంభం నుండి నేటివరకు వరకు సాగిన తమ స్నేహం ఒక విలువైన ఆస్తిగా భావిస్తున్నాట్లు తెలియజేసారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు సుబ్బారావు, కృష్ణారావులను సన్మానించారు. తాము నేడు వివిధ రంగాలలో ఉన్నత స్థానాల్లో ఉన్నారంటే మాణిక్ భవన్ పాఠశాల అనే జ్ఞాన మందిరం, గురువులే కారణం అన్నారు. మాణిక్ భవన్ పాఠశాల %-% తన విజయపథానికి తొలి అడుగు అని అన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే, బలమైన పునాది అవసరమని. అలాంటి పునాది తనకు మాణిక్ భవన్ పాఠశాల అని పేర్కొన్నారు. పాఠశాలలో నేర్చుకున్న విద్య, విలువలు, క్రమశిక్షణ %-% ఇవన్నీ తన జీవితాన్ని తీర్చిదిద్దిన మూలస్తంభాలుగా నిలిచాయన్నారు. నేడు తను ఒక విజయవంతమైన వ్యాపారవేత్తగా ఎదగగలగడం, అలాగే నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యుడిగా ప్రజల సేవలో ఉండగలగడం, తన గురువుల ఆశీర్వాదం, పాఠశాల ఇచ్చిన మార్గదర్శకత వల్లే సాధ్యమైంది తను గర్వాంగా తెలియజేసారు. తమ జీవితంలో ఎన్నో కష్ట సుఖాలను చూసాం అని ఆనాటి ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన నుండి ఈనాటి మోడీ సంక్షేమ పాలనవరకు అన్నీ చూస్తూ వస్తున్నామన్నారు. తమకు ఉన్న అనుభవాన్ని జ్ఞానాన్ని చుట్టూ ఉన్న సమాజ శ్రేయస్సుకు ఎలా ఉపయోగించాలనేది ఈ వయసులో ముఖ్యమైన ఘట్టంగా పేర్కొన్నారు. విద్య, వైద్య రంగాలలో సేవలందించడం, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం, గోసేవ వంటి కార్యక్రమాల్లో పాల్గొనడం చేయాలన్నారు. ముఖ్యంగా తమ అనుభవంతో సమాజంలో చైతన్యాన్ని తీసుకురావాలని యువతను సరైన మార్గంలో నడిపిస్తున్న వారిని అన్ని రంగాలలో రాణించేలా ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, గోపాల్ రెడ్డి, గౌతమ్, మోహన్ పాటోళ్ల చిన్నరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బీసీల విషయంలో కాంగ్రెస్, బిజెపిలు రెండు తోడు దొంగలే



అక్షరవిజేత, దేవరకొండ

బీసీలను మోసం చేయడంలో కాంగ్రెస్, బిజెపిలు రెండు తోడు దొంగలని టిఆర్ఎస్ మండల యువజన ప్రధాన కార్యదర్శి కర్ణకంటి రజినీకాంత్ విమర్శించారు భారత ప్రభుత్వం 1992 పంచాయతీ రాజ్ చట్టం ద్వారా అప్పటివరకు కొన్ని వర్గాలకు స్థానిక సంస్థల లో రిజర్వేషన్ లేని వారిని 50% ఉన్న రిజర్వేషన్ శాతం పెంచకుండా ఒక వర్గాన్ని సంతృప్తి పరచడం కోసం వారికి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించి ఆనాడు బీసీలకు ఉన్న రిజర్వేషన్లు తగ్గించారు స్థానిక ఎన్నికల్లో కొన్ని వర్గాలకు రిజర్వేషన్లు కల్పించాలని తహతహలాడిన ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం మరి సాధారణ ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం అనే అంశాన్ని విస్మరించింది అదేవిధంగా ఆ విధంగా ప్రారంభమైన బీసీల రిజర్వేషన్లు నానాటికి తగ్గుతూ రావడం జరిగింది ఈనాడు బీసీల మీద ప్రేమ వెలకపోస్తున్న బిజెపి ప్రభుత్వ పెద్దలు ఆనాడు అధికారంలోకి వచ్చాక బీసీల రిజర్వేషన్ల కోసం ఎటువంటి చర్యలు తీసుకోకుండా వారు కూడా పాత పద్ధతిని అనుసరించారు. 2010 ఇంద్రసాహానికేసు సందర్భంగా బీసీల ప్రస్తావన వచ్చినప్పుడు కేంద్రం రాష్ట్రంలో అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ పెద్దలు బీసీల రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ చేసి బీసీల రిజర్వేషన్ శాతం పెంచటం కోసం ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఈనాడు బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని కపట ప్రేమ వోలక పోస్తున్నారని ఆరోపించారు .కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అన్ని రంగాల్లో కల్పించాలని కోర్టులు, చట్టాలు, కేసులని కుంటి సాకులు చెబుతూ బీసీలకు అన్యాయం చేయాలని చూస్తే రాబోవు స్థానిక ఎన్నికలు ఇతరత్రా ఎన్నికల్లో బీసీ సమాజం కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పటం ఖాయమని తెలిపారు. అదేవిధంగా బీసీల రిజర్వేషన్ల పై బిజెపి నాయకులకు చిత్తశుద్ధి ఉంటే బీసీల రిజర్వేషన్ల కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రాజ్యాంగ సవరణ చేయించి ఐనా బీసీలకు జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో రిజర్వేషన్లు సాధించాలని డిమాండ్ చేశారు. లేకుంటే బీసీలపై బిజెపి వాళ్లది కూడా కపట ప్రేమని తేలిపోతుంది అని పేర్కొన్నారు

## నవాజ్ జంగ్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**ఆవాజ్ ఖమ్మం త్రీ టౌన్ నాయకులు షేక్ హిమామ్ డిమాండ్.**





అక్షర విజేత ఖమ్మం::

తెలంగాణ సాగునీటిపారుదల పితామహుడు ఎన్నో అద్భుత కట్టడాలను నిర్మించిన గొప్ప ఇంజనీర్ మీర్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ అంత గొప్ప వ్యక్తి జయంతి ఉత్సవాలను ప్రభుత్వం విస్మరించిందని అవాజ్ ఖమ్మం త్రీ టౌన్ నాయకులు షేక్ హిమామ్ అన్నారు. ఈరోజు ఆవాజ్ ఖమ్మం 3 టౌన్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో ఎన్నో సాగునీటి ప్రాజెక్టులకు మరియు హైదరాబాదు నగరంలో ఎన్నో చారిత్రాత్మక భవనాల కట్టడాలకు రూపశిల్పి అయిన ప్రముఖ ఇంజనీర్ మీర్ అలీ నవాజ్ జంగ్ జయంతిని ప్రభుత్వమే లాంచనప్రాయంగా జరపాలి కానీ ఎక్కడా కూడా ప్రభుత్వం అలాంటి ఉత్సవాలను జరపలేదు 2014లో తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆయనకు ఇంజనీర్ల దినంగా ప్రకటించారు కానీ ఎక్కడా కూడా ప్రభుత్వపరంగా జయంతి ఉత్సవాలు గాని నివాళులర్పించడం కానీ ఆయన గుర్తు చేసుకోవడం గానీ జరగడం లేదు ఎన్నో సాగునీటి ప్రాజెక్టులు నిర్మించిన అతను ఎన్నో చారిత్రాత్మక కట్టడాలకు ఇంజనీర్ గా ఉండి చేసినటువంటి నవాజ్ జంగ్ ను మరిచిపోవడం చాలా బాధాకరం చాలా విచారకరం ఇప్పటికైనా ప్రభుత్వాలు ఆలోచించి నవాజ్ జంగ్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వపరంగా లాంచనంగా జరపాలని అలాగే పాఠ్యాంశాలలో ఆయన జీవిత చరిత్రను ఆయన కట్టిన కట్టడాలను పాఠ్యాంశంగా రూపొందించాలని భవిష్యత్ తరాలకు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బీసీలకు ద్రోహం చేసేందుకు కాంగ్రెస్ కుట్ర మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు !!

అక్షర విజేత ,శివంపేట.

శివంపేట మండల కేంద్రంలోని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణా గౌడ్ అధ్యక్షతన శివంపేట మండలమాజీ జెడ్పిటిసి పబ్బమహేష్ గుప్తా, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపే కుల గణన బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల బీసీలకు ప్రస్తుతం ఉన్న 23% రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతాం అని ఇది కాంగ్రెస్ ఇచ్చిన హామీ.

కానీ గడిచిన 18 నెలల కాలంలో దానిని అమలు చేయాలని చిత్తశుద్ధి హస్తం పార్టీలో ఏ కోశానా లేకుండా పోయింది. కమిషనర్ నియామకం ఇంటింటి సర్వే నిర్వాహన నివేదికలు అసెంబ్లీలో బిల్లుల ఆమోదం వరకు ప్రభుత్వం వ్యవహరించిన తీరే ఎందుకు అడ్డం పడుతున్నది .అంతేకాదు కేంద్రం 9వ షెడ్యూల్లో చేర్చాలని అది కాదంటే పార్టీ పరమైన రిజర్వేషన్లు కల్పిస్తామని ఒకసారి రాజ్యాంగబద్ధంగా కల్పిస్తామని మరోసారి ఆర్డినెన్స్ ద్వారా అమలు చేస్తామని ఇప్పుడు ఇలా పూటకో మాట చెబుతూ రిజర్వేషన్ల అంశాన్ని పూర్తిగా గందరగోళం చేస్తున్నది. కాంగ్రెస్ అనుసరించిన విధానాల ఫలితంగా అనేక న్యాయపరమైన సవాలు ఎదరవడమే కాదు చివరికి ఉన్న రిజర్వేషన్లు దక్కకుండా పోయే ప్రమాదం వచ్చి పడిందన్న ఆందోళన బీసీ వర్గాల్లో వ్యక్తం అవుతున్నది. కాంగ్రెస్ విధాన రహిత లోప బుయిష్టి మార్గదర్శకాలతో రిజర్వేషన్ల అంశం



పీటముడిగా మారింది. తెలంగాణలో బీసీలకు 42 శాతం అమలు చేసే వరకు పోరాడుతామని అన్నారు. అలాగే ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు అయినా కూడా గ్రామపంచాయతీలో అభివృద్ధి కుంటుపడింది. గ్రామాలలో పారిశుద్ధ్యం లోపించిందని హెద్దేవా చేశారు . ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి , మాజీ ఎంపిటిసి గోవింద నాయక్, మండలంలోని వివిధ గ్రామాలసీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ వర్గాల అభ్యున్నతి, ఆకాంక్షలకు చిరునామా కాంగ్రెస్ పార్టీ

**రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి**

అక్షర విజేత మహేశ్వరం



సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం అనే విషయం నాడు మర్రి చెన్నారెడ్డి, నేడు రేవంత్ రెడ్డి,లు నిరూపించారు, వారి నిర్ణయం, కాంగ్రెస్ అభిమతం చరిత్రలో నిలిచిపోయే నిర్ణయాలు అని అన్నారు.ఎన్నికలలో ఇచ్చిన మాటకు కట్టుబడి కులగణతో కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ హామీ అమలుచేసి బీసీ వర్గాల ఆశయాలకు న్యాయం చేస్తూ 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కాబినెట్ నిర్ణయం, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ కోటాకు అమోదం చారిత్రాత్మక నిర్ణయం దేశంలో ఎక్కడ లేనివిధంగా బీసీ రిజర్వేషన్లు అమలు చేయడం. 2018 పంచాయతీరాజ్ చట్టం సవరణ చేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అని అన్నారు.రిజర్వేషన్ల అమలును జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు చేస్తున్న అసత్యారోపనలు ప్రజలు పట్టించుకోరని బడుగులపై ప్రేముంటే ఇప్పటికైనా ప్రభుత్వానికి సహకరించాలని పాండురంగా రెడ్డి అన్నారు.

# రిపేర్‌కు నోచుకోని నిఘా నేత్రాలు

**అలంకారప్రాయంగా నిఘా నేత్రాలు**
**అధికారులు తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు**





అక్షర విజేత వీపనగండ్ల:

వీపనగండ్ల మండల కేంద్రంలో నిఘా నేత్రాలు అలంకారప్రాయంగా మారాయి. నిఘా నేత్రాలు ఏర్పాటు చేయించడంలో చూపించిన చొరవ ఆర్భాటం... వాటి నిర్వహణలో అధికారులు చూపించలేకపోతున్నారు. దీంతో అవి క్రమక్రమంగా నిరుపయోగంగా, అలంకారప్రాయంగా మారాయి. కొన్ని నిఘా నేత్రాలు ఆకాశానికి,నేలకు చూడగా మరికొన్ని నిఘా నేత్రాలు తుప్పుబట్టి పోయాయి.నిఘా నేత్రాలకు ఏర్పాటు చేసిన బాక్సులలో పిట్టగూళ్లకు నిలయంగా మారాయి. అయినప్పటికీ వాటి గురించి పట్టించుకు నేనాథుడే కరువయ్యాడు.ఇదే అదనుగా భావించిన దొంగలు పట్టపగలే దొంగతనాలకు రెచ్చిపోతున్నారు. ఇవి పాడైపోవడంతో మరమ్మతులు చేయించకపోగా...అధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వరుస దొంగతనాలు జరుగుతున్నందువలన మండల ప్రజలు హడలెత్తిస్తున్నారు. గత సంవత్సరం జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున కానమోని సత్యనారాయణ ఇంటిలో నగదు,బంగారు,వెండి దొంగతనం జరిగింది. కేవలం ఆ పరిసర ప్రాంతాలలో నిఘా నేత్రాలు ఉన్నప్పటికీ పనిచేయకపోవడంతో ఇప్పటివరకు ఆ దొంగలు ఎవరు గుర్తించలేకపోయారు. మండల కేంద్రంలో ఏవైనా నేరాలు, సంఘటనలు జరిగినప్పుడు పోలీసులు ప్రైవేటు వ్యక్తులు దుకాణాదారులు ఏర్పాటు చేసుకున్న నిఘా నేత్రాలపై ఆధార పడాల్సి వస్తోందని ప్రజలు అనుకుంటున్నారు.ఇప్పటికై మండల అధికారులు స్పందించి పాడైన నిఘా నేత్రాలను వెంటనే మరమ్మతు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

# సొంత నిధులతో రోడ్లకు మరమ్మత్తులు చేసుకున్న కాలనీవాసులు.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

సొంత నిధులతో రోడ్లకు మరమ్మత్తులు కాలనీవాసులు మరవత చేసుకున్నరు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని తుర్కయంజాల్ మున్సిపాలిటీలో ఏవి నగర్ 4 లో నివాసముంటున్న కాలనీవాసులు ఎన్నిసార్లు రాజకీయ నాయకులకు, అధికారులకు దృష్టికి తీసుకెళ్లిన రోడ్లు, డ్రైనేజీ పనులను పట్టించుకోవడం లేదంటూ కాలనీలో ఉన్న ఓనర్స్ అందరూ శనివారం రోడ్లపై మట్టి పోయించుకొని రోడ్లు మరమ్మతులు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ రోడ్లు, డ్రైనేజీ మరమ్మత్తుల కోసం ప్రజా ప్రతినిధులు, అధికారుల చుట్టూ తిరిగి ఎన్నిసార్లు విన్నవించుకున్నప్పటికీ ప్రయోజనం లేకపోవడంతో తామే సొంతంగా రోడ్డును బాగు చేసుకుంటున్నట్లు కాలనీవాసులు తెలిపారు. అనంతరం ప్రభుత్వం, అధికారులు తీరుపై అసహనం వ్యక్తం చేశారు. రేపు రాబోయే ఎలక్షన్ లో ఏ రాజకీయ పార్టీ నాయకులు వచ్చినా వాళ్లకు తమ ఏవి నగర్ 4 లోని కాలనీవాసులు తగిన బుద్ధి చెప్తామంటూ వాపోయారు.



# సదాశివాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన

**మార్కెట్ యార్డ్ చైర్మన్ వెన్నపూసల,సీతారాములు**



అక్షర విజేత నేలకొండపల్లి

నేలకొండపల్లి మండలంలోని సదాశివాపురం గ్రామంలో తెలంగాణ రెవిన్యూ, గృహ నిర్మాణం మరియు సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సదాశివాపురం గ్రామంలో మంజూరి చేసిన ఇందిరమ్మ ఇల్ల ను మంత్రి క్యాంప్ కార్యాలయం ఇంచార్జి దయాకర్ రెడ్డి సూచలనతో ఇందిరమ్మ ఇల్ల,నిర్మాణలను,పరిశీలించిన నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు.ఈ సందర్బంగా సీతారాములు మాట్లాడు మన మంత్రివర్యులు పొంగులేటి శ్రీను అన్న ప్రతి పేదవారి సొంత ఇంటి కలను నిజం చేసారు అని అన్నారు.గ్రామాలను అభివృద్ధి పరచాలని పేదవారిని ఆదుకోవాలని పొంగులేటి శ్రీన అన్న కృషి చేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మమ్మయ్య మరియన్న దుంపల వెంకటేశ్వర్లు మేళ్లచెర్వు నాగేశ్వరావు యాండ్రా శ్రీను సైదులు కందుల వెంకటి ప్రసాద్ జిల్లాపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఖమ్మం డిపో నుండి వివిధ రూట్లకు టూర్ ప్యాకేజీ ప్రకటన

**ు-డిపో మేనేజర్ ఖమ్మం**

అక్షర విజేత ఖమ్మం:ు-

ఖమ్మం డిపో నుండి టూర్ ప్యాకేజీల కింద ఈ క్రింది తెలిపిన రూట్ల నందు డీలక్స్ బస్సులు భక్తుల సౌకర్యార్థం నడపబడుచున్నవి.. ఇట్టి బస్సులు ఖమ్మం కొత్త బస్టాండ్ నుండి బయలుదేరును.. అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం కలదు

ప్రతి శుక్రవారం ఉదయం 4:00కు ఒక డీలక్స్ బస్సు ఖమ్మం నుండి వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనము, పెనుగొండ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దర్శనము, ఆ తరువాత ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనంతో కలదు. సర్వీస్ నంబర్ 88666 చార్జీ ఒక్కరికి రానుపోను రూ.850 రూపాయలు

ప్రతి ఆదివారము ఖమ్మం బస్ స్టేషన్ నుండి డీలక్స్ బస్సు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దర్శనము ఆ తరువాత స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనము తో తిరుగు ప్రయాణం చార్జి ఒక్కరికి రూ.700 రూపాయలు సర్వీస్ నెంబర్ 8999

ఇట్టి తెలిపిన బస్సులకు అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యము కలదు టిక్కెట్లు ఆన్లైన్లో టీజీ ఆర్టీసీ వెబ్సైట్ను లేదా ఖమ్మం కొత్త బస్టాండ్ లోని టికెట్ రిజర్వేషన్ కౌంటర్ నందు పొందవచ్చును.

కావున భక్తులు ఇట్టి సదవకాశమును వినియోగించుకొని ఆ దేవుల కృపకు పాత్రులు కాగలరు మరిన్ని వివరాలకు ఖమ్మం కొత్త బస్ స్టేషన్ నంబర్ 9959225979 ఖమ్మం పాత బస్టాండ్ నెంబర్ 9959225965, డిపో మేనేజర్ 9959225958 అసిస్టెంట్ మేనేజర్ 7382858084 సంప్రదించగలరు.




# భారతీయ జనతా పార్టీలో పలువురు కార్యకర్తలు చేరిక



అక్షరవిజేత, దేవరకొండ

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు ఆకార్షితులై దేవరకొండ మండలం ఉమ్మడి కొండ భీమనపల్లి గ్రామపంచాయతిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలనుండి 70మంది కార్యకర్తలుబీజేపీ దేవరకొండ మండల అధ్యక్షుల నేనావత్ రాము నాయక్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగినది.పార్టీలో చేరినవారిలో హన్మంతు, దేవుజి, సేవాలాల్, రమేష్, పాండు, సాయి, చిన్న విజయ్, జ్యోతి, లలిత, అరుణ ఈ కార్యక్రమానికి విచ్చేసినా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ కుమార్ పార్టీలో చేరినవారికి పార్టీ కండువా కప్పి సాధారంగా అవ్వహానించారు వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము లో భారతీయ జనతా పార్టీ రోజురోజుకి పుంజుకుంటుదని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటిఇంటికి చేరావేయాలని రాబోవు రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలోని ప్రతి గ్రామా పంచాయతీ లో కాషాయపు జండా ఎగారావేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్రా ఉపాధక్షులు అంకూరి నర్సింహా, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి నేనావత్ వినోద్ రాథోడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నమోని రాములు, నల్గొండ జిల్లా బీజేపీ ఉపాధక్షులు వనం నరేందర్ రెడ్డి, నల్గొండ జిల్లా ఎస్టి మోర్చా ప్రధాన కార్యదర్శి నేనావత్ అంజి నాయక్, గుండాల అంజయ్య, జల్ద భాస్కర్, రెడ్డి శంకర్, వడ్త్యా బిక్షపతి జాదవ్, దేవరకొండ మండల బీజేపీ ఉపాధక్షులు వడ్త్యా రవీందర్, కొర్ర లచ్చిరాం నాయక్,నేనావత్ జైరాం నాయక్, శంకర్ నాయక్, పాత్లావత్ సిద్దు. ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.




# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు.



అక్షర విజేత కమలాపూర్

కమలాపూర్ మండలంలోని కమ్యూనిటీ హాల్ లో హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 26 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజలందరినీ ఆదుకుంటుందని ఇందిరమ్మ రాజ్యాం స్థాపనకు సోనియాగాంధీ ఆశీర్వాదంతో రాహుల్ గాంధీ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశంలోనే ముందుంటుందని ప్రణవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలసాని రమేష్ గౌడ్, పోడేటి బిక్షపతి,డాక్టర్ మౌటం కుమారస్వామి,వాసాల శ్రీనివాస్, మాట్ల రమేష్ బోల్లం రాజిరెడ్డి, వంశీధర్ రావు,శనిగరం రమేష్,,శోభన్,రమేష్ మహేందర్,అశోక్ రావు,రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ వి ఐ విద్యార్థి విభాగం, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన బొలెరో వాహనం

దివ్య చక్ర వాహనదారుడు జంగయ్య మృతి



అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం బండమీది గూడూరు గ్రామానికి చెందిన గోల్కొండ జంగయ్య %వా/శీ% లేట్ జంగయ్య, వయస్సు: 57సం.రాలు అను వ్యక్తి తన టీవీఎస్ లూనా గల దానిపై తన మరదలు లక్ష్మమ్మ ను ఎక్కించుకొని జైత్వారం గ్రామం నుండి గూడూర్ గ్రామం వెళ్తుండగా, మార్గమధ్యలో కొత్తగూడ గ్రామానికి దగ్గరలో ఉన్న మద్ది లక్ష్మారెడ్డి పౌల్ట్రీ ఫామ్ దగ్గరకు రాగానే కొత్తగూడ నుండి జైత్వారం వైపు వెళ్తున్న బోర్వెల్ వాహనం -8916గల దానిని నడుపు డ్రైవరు అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చి జంగయ్య నడుపుతున్న లూనా కి టక్కరు ఇవ్వగా, జంగయ్య అక్కడికక్కడే తలకు తీవ్ర రక్తగాయం అయి చనిపోగా, లక్ష్మమ్మ కి గాయాలు అయినవి. లక్ష్మమ్మ ను వెంటనే చికిత్స నిమిత్తం 108అంబ్యులెన్స్ నందు ఉస్మానియా ఆసుపత్రికి తరలించినారు. ఇట్టి విషయంలో కందుకూర్ పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చారిత్రాత్మకమైన త్రికూట ఆలయాన్ని సందర్శించిన

భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు చౌడ రమేష్





అక్షర విజేత: రఘునాథపల్లి:

ఈరోజు నిడిగొండ గ్రామంలోని చారిత్రాత్మకమైన త్రికూటాలయాన్ని భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు చౌడ రమేష్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లనే కొన్ని వందల ఏళ్ల చరిత్ర కలిగిన త్రికూట ఆలయం శిథిలావస్థకు చేరుకున్నదని,గతంలో ఈ ఆలయం పునః నిర్మాణానికి నిధులు మంజూరు అయినా కూడా నామ మాత్రంగా పనులు చేసి వదిలేశారు అని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ఈ ఆలయాన్ని పునః నిర్మించి దేవాదాయ శాఖ ఆధినంలోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పుప్పాల వేణు కుమార్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కావటి ముత్యాలు, ఒబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ద్యావర రాజు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సోమేశ్వర్,మండల ఉపాధ్యక్షులు దైతల రంజిత్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు చెవ్వ రాజు, యామంకి కొమురెల్లి, మల్కాపురం శ్రీకాంత్, మహేందర్ జీ, రవి,యామంకి కమలాకర్, వీరోజీ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ సిద్ధాంతం కోసం పనిచేస్తే తప్పకుండ అవకాశాలు

కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజక వర్గ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-

అసిఫాబాద్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పని చేస్తున్నవారికి తప్పకుండ పదవులు వస్తాయని అజ్మీరా శ్యామ్ నాయక్ అన్నారు శనివారం అసిఫాబాద్ జిల్లా కేంద్రం లోని ప్రేమలా గార్డెన్ లో నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో ఎంపీరాజ్యసభ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి అనిల్ కుమార్ యాదవ్ మరియూ టీపీసీసీ ప్రధానా కార్యదర్శి అచ్యుతు రమేష్ బాబుఎమ్మెల్సీ దండే విట్టల్ మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ రాష్ట్ర చెర్మాన్ తిరపతి తో కలిసి శ్యామ్ నాయక్ పాల్గొన్నారు ఈ సందర్భంగా శ్యామ్ నాయక్ గారు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతం కోసం పనిచేస్తే తప్పకుండ అవకాశాలు వస్తాయని భరోసా ఇచ్చారు కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం కోసం పనిచేస్తోందని కష్టపడి పనిచేస్తే పదవుల్లో అందరికి అవకాశం ఉంటుందని వివరించారు ఎవరికీ పదవులు వచ్చినా అంతా కలసి పార్టీ కోసం పని చేయాలని సూచించారు పాత కొత్త తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేసినప్పుడే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిస్తామని తెలిపారు ఈ సమావేశంలో పలువురు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలు కేసీఆర్ పాలనే కోరుకుంటున్నారు

స్థానిక ఎన్నికల్లో ఎగిరేది గులాబీ జెండానే
మాజీ ఎమ్మెల్యే రవిశంకర్





అక్షర విజేత మల్యాల కొండగట్టు

మల్యాల మండల స్థాయి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ శనివారం బూరుగుపెల్లి క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.

రవి శంకర్ మాట్లాడుతూ ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలనే కోరుకుంటున్నారని,స్థానిక ఎన్నికలు ఎప్పుడు జరిగినా విజయం మనదే ఆరుకి ఆరు మండలాల్లో ఎగిరేది గులాబీ జెండానేనని,ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని,ఇప్పటివరకు రాష్ట్రంలో కాంగ్రెస్ అభివృద్ధి చేసింది ఏమీలేదని,బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుందని అన్నారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలలో కోతలు ఎగవేతలు తప్ప చేసింది ఇచ్చింది శూన్యం అని,ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తగిన బుద్ధి చేపటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.రైతు బంధు రెండు పంటలకు ఎగనామం పెట్టారని రైతు రుణమాఫీ 60 శాతం రైతులకు కూడా జరగలేదని తెలిపారు.

మహిళలకు తులం బంగారం మరియు 2,500 రూ ఇస్తానని,భూమి లేని పేదలకు 12,000 ఇస్తామని ప్రజలను మోసం చేశారని తెలిపారు.

కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జనగం శ్రీనివాస్ మాజీ ఎంపీపీ శ్రీలత,తిరుపతి రెడ్డి,సాగర్ రావు, మధుసూదన్ రావు,ఎండి అజారుద్దీన్,దశరథంమాజీ ప్రజా ప్రతినిధులు,మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన రవిచందర్ రెడ్డి



అక్షరవిజేత ,కేసముద్రం :

ఇటీవల ప్రమాదవశాత్తు ఎర్రవల్లి వ్యవసాయ క్షేతంలోని బాత్రూంలో జారిపడటంతో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎడమ కాలి తొడ ఎముక ఫ్రాక్చర్ అయిన సంగతి తెలిసిందే. శాస్త్ర చికిత్స చేసుకొని విశ్రాంతి తీసుకుంటున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని మహబూబాబాద్ జిల్లా బీఆర్ఎస్ నాయకుడు రావుల

రవిచందర్ రెడ్డి శనివారం పరామర్శించారు. హైదరాబాద్ అజిత్ నగర్ లోని ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి స్వగృహంలో కలిసిన రవిచందర్ రెడ్డి కాలి గాయం నుండి ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. రవిచందర్ రెడ్డితో పాటు నాయకులు ఉమా మహేశ్వర రావు, ఏకాంబరం తదితరులు రాజేశ్వర్ రెడ్డి ని పరామర్శించారు.

# రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నాం
గీసుగోండ మండలం కొనయమాకుల రైతు వేదిక యందు
ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన పరకాల ఎమ్మెల్యే రేవూరి



అక్షర విజేత, గీసుగొండ/ హనుమకొండ

హన్మకొండ జిల్లా గీసుగొండ మండలం కోనాయ మాకుల రైతు వేదిక యందు 15వ,16 వ డివిజన్ మరియు గీసుగొండ మండలాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి ద్వారా ఇప్పటివరకు 4030 మంది లబ్ధిదారులకు 27 కోట్ల 63 లక్షల 72 వేల 700 రూపాయలు పంపిణీ చేసామన్నారు. పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిలుస్తుందని, అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఇప్పటివరకు 14 విడతలుగా పంపిణీ చేశామని, గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ వాళ్లు అంటేనే సీఎంఆర్ఎఫ్ %ఽ% కళ్యాణ లక్ష్మి పక్కన పెట్టే వారిని, కాంగ్రెస్ ప్రభుత్వం లో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి తేడా గుర్తించాలని, గత ఉమ్మడి ఆంధ్ర పాలకుల కంటే ఎక్కువగా కల్వకుంట్ల ఫ్యామిలీ దోచుకున్నారన్నారు. టిఆర్ఎస్ నాయకులు బోగస్ మాటలతో నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని, బిఆర్ఎస్ కుటుంబం రాబందుల కుటుంబమని, రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలన్నారు. సోషల్ మీడియా వేదుక ద్వారా బిఆర్ఎస్, బిజెపి నాయకుల అసత్యపు ప్రచారాలను త్రిప్పి కొట్టాలని అన్నారు.



# తుర్కయంజాల్ మున్సిపాలిటీ ని అభివృద్ధి చేస్తాం

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం : -**

తుర్కయంజాల్ మున్సిపాలిటీ అన్ని రంగాల్లో మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీలోని కమ్మగూడ, రాగన్నగుడ, మన్నెగూడ, తుర్కయంజాల్ మున్సిపాలిటీలో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ వివిధ రకాల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, తాగునీటి సమస్యలు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీ వార్డుల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత కల్పించాలని ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులకు సూచించారు. వార్డులలో నెలకొన్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నుండి నిధులు విడుదల చేయించేందుకు ప్రభుత్వంతో చర్చిస్తామన్నారు. అభివృద్ధి సంక్షేమే లక్షంగా ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్తకురుమ మంగమ్మ, టీపీసీసీ కార్యదర్శి కొత్తకురుమ శివకుమార్, ధనరాజ్ గౌడ్, కాకుమాను సునీల్, మెతరి దర్శన్, బింగి దాస్, కుంట గోపాల్ రెడ్డి, పల్ల శ్రీనివాసరెడ్డి, సత్యనారాయణ, గోపాల్, ఎస్ ఎస్ శర్మ, ఎరుకల రవి, గుండ్ల అశోక్, కొండారెడ్డి, సుబ్బారావు, రాజ వర్ధన్ రెడ్డి, సోమారెడ్డి మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన మొక్కలు పెంచడం లక్ష్యంగా చర్యలు

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు.**

**-ఖమ్మం వై.ఎస్సార్ నగర్ లో వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి.**





**అక్షర విజేత ఖమ్మం:**

వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యకరమైన, ప్రజలకు ఉపయోగపడే మొక్కలు పెంచడం లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ విక్రమ్ సింగ్ లతో కలిసి శనివారం, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధి 8వ డివిజన్ వై.ఎస్సార్ నగర్ లో వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని 2 ఎకరాల స్థలంలో ఆర్కానట్ (వక్క) మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ

వన మహోత్సవం కార్యక్రమం క్రింద నాటిన మొక్కలకు రెగ్యులర్ గా వాటరింగ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరంలో రోడ్డు కిరువైపులా, డివైడర్ల వద్ద మొక్కలు నాటేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు.

రోడ్డు విస్తరణ పనులు చేసే సమయంలో చెట్లను తరలించే టెక్నాలజీ వినియోగించాలని అన్నారు. ప్రజలకు, వాతావరణానికి ఉపయోగపడని మొక్కలు గతంలో నాటే వారని, నేడు ప్రజలకు, రైతులకు ఉపయోగపడే విధంగా మోడల్ ప్లాంటేషన్ లో పంటనిచ్చే ఆర్కానట్ (వక్క) మొక్కలు నాటుతున్నామని అన్నారు.

రోడ్డు మీడియన్ లలో వేసిన కోనోకార్పస్ మొక్కల వల్ల ఆరోగ్యానికి ఇబ్బందని వస్తున్న వార్తల దృష్ట్యా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో పూర్తి స్థాయిలో తొలగించామని, వీటి స్థానంలో మహాగని, ఆర్కానట్ మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అటవీ, సంబంధిత శాఖల అధికారులు, లక్కీ కిడ్స్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నాం**

**మూడు పవిత్రమైన కార్యక్రమాలు...**

**సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు**






**అక్షర విజేత, సంగెం/ హన్మకొండ**

హనుమకొండ జిల్లా సంగెం మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం నాడు 17వ డివిజన్ సంగెం మండల పరిధిలోని అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఇప్పటి వరకు 15 విడతలుగా సంగెం మండలం లోని 401 మందికి 1కోటి 32 లక్షల 41 వేల 500 రూ. ఆర్థిక సహాయాన్ని అందజేశామన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. మూడు పవిత్రమైన కార్యక్రమాలు సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లను తీసుకున్నామన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని, సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయన్నారు. సోషల్ మీడియా ద్వారా బిఆర్ఎస్, బిజెపి నాయకుల అసత్యపు ప్రచారాలను త్రిప్పి కొట్టాలని అన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈనెల 14వ తేదీన రేషన్ కార్డులను పంపిణీ చేయబోతున్నామని, అర్హులైన ప్రతివారికి రేషన్ కార్డులను పంపిణీ చేస్తామన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా ప్రతి గ్రామానికి ఒక అధికారిని, మండలంలోని భూ విస్తీర్ణం ఆధారంగా సర్వేయర్లను నియమించబోతున్నామన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. రైతులకు సకాలంలో యూరియా అందేలా చర్యలు తీసుకుంటున్నామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంట్, 500 రూ గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, డైట్ చార్జీల పెంపు తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టును పరామర్శించిన టీయూడబ్ల్యూజే నాయకులు.



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**

ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన సాక్షి రిపోర్టర్ జానకిరామ్ మాతృమూర్తి ఇటీవల అకాల మరణం చెందడంతో శనివారం మోతుగూడ గ్రామంలోని ఆయన నివాసానికి టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ సంఘం నాయకులతో కలిసి ఆయనను పరామర్శించారు ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్ టీయూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి అడప సతీష్ టీయూడబ్ల్యూజే జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవునూరి రమేష్ టీయూడబ్ల్యూజే నాయకులు నగరారె తారు మిలిన్ కుమార్ ు పాల్గొన్నారు

# తుక్కుగూడ ద మాస్టర్ మైండ్స్ స్కూల్ లో ఘనంగా బోనాల ఉత్సవాలు

**బోనమెత్తిన విద్యార్థులు ఉపాధ్యాయులు**

**పోతరాజు వేషధారణలో నృత్యాలతో అలరించిన చిన్నారులు**

**అక్షర విజేత మహేశ్వరం**

మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీలో ద మాస్టర్ మైండ్ స్కూల్ లో తమ పిల్లల టాలెంట్ చూసి ఆనందం వ్యక్తం చేసిన తల్లితండ్రులు, బోనాల జాతర మహోత్సవంల మారిన పాఠశాల ప్రాంగణం,కార్యక్రమంలో పాల్గొన్న ద మాస్టర్ మైండ్స్ ప్రిన్సిపల్ భాస్కర్ రాథోడ్, మహేశ్వరం నేటితరం విజేందర్ తుక్కుగూడ మున్సిపల్ కేంద్రంలోని ద మాస్టర్ మైండ్స్ స్కూల్ లో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అనేకమంది విద్యార్థులు వివిధ కళారూపాలలో అలరించి నృత్యం చేశారు. చిన్నారులు పోతరాజు వేశాలలో అలరించారు. అది చూసి వారి తల్లితండ్రులు ఆనందంతో మురిసిపోయారు. చదువుతో పాటు విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు కూడా ఎంతో తోడ్పడుతాయని పాఠశాల ప్రిన్సిపల్ భాస్కర్ రాథోడ్ తెలిపారు. తద్వారా విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనూ కాకుండా ఉంటారని చదువుతో పాటు ఇతర రంగాలలో కూడా రాణించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడం కోసం తోడ్పడుతాయన్నారు. మాస్టర్ మైండ్ పాఠశాలలో విద్యార్థులు అనేక కార్యక్రమలలో వారి సంపూర్ణ వికాసానికి ఉపయోగపడుతాయని ఆయన వివరించారు. అనంతరం మహంకాళీ అమ్మ వారికి బోనాలను సమర్పించి నైవేద్యం పెట్టారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,తల్లితండ్రులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ నేషనల్ సిల్వర్ పథకాన్ని సాధించిన బత్తుల శ్రీనుని అభినందించిన కాలనీవాసులు



**అక్షర విజేత ఖమ్మం:-**

సౌత్ నేషనల్ పారాస్పోర్ట్స్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తిరుపతిలోని తుమ్మలగుంట స్పోర్ట్స్ అకాడమీ లో జరిగిన షార్ట్ పుట్ గేమ్ లో బత్తుల శ్రీను తెలంగాణ రాష్ట్ర ఖమ్మం జిల్లా ఖమ్మం టౌన్ బురాన్ పురం లోని వ్యక్తి సిల్వర్ పథకాన్ని సాధించారు అట్టి కార్యక్రమాన్ని బురాన్ పురం లోని కనకదుర్గం కాలనీవాసులు బత్తుల శ్రీను ని ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవల వీరబాబు, చల్ల గాంధీ, పెనుగొండ కృష్ణ మూర్తి, చల్లా కోటి, బత్తుల నరసయ్య, బత్తుల వెంకన్న, బత్తుల ఎల్లయ్య, అంగిరేకుల రవి, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు రానున్న ఇంటర్నేషనల్ గేమ్లో గోల్డ్ మెడల్ సాధించాలని భవిష్యత్తులో ఇలాంటి మెడలను ఎన్నో సాధించాలని ఈ సందర్భంగా దేవల వీరబాబు మరియు కాలనీ నివాసులు కోరుచున్నారు. కోచి వేణు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పండగల దృష్ట్యా రోడ్డు మరమత్తులు గుంతలను పూడ్చినా జిహెచ్ఎంసి సిబ్బంది

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**

ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ లో రోడ్ల డామేజ్ మాన్యువల్స్ పనులు మరమత్తు పనులు చేపట్టారు.స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో టీచర్స్ కాలనీ మెయిన్ రోడ్ లో రోడ్స్ డ్యామేజ్ కావడంతో మరమత్తు చేపట్టాలని స్థానికులు కోరారు.దీనితో స్పందించిన ముద్ద అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. రాబోవు వర్షాకాలం, బోనాలు,వినాయక చవితి పండుగల దృష్ట్య డివిజన్లోని ప్రతి కాలనీ, బస్తీలలో రోడ్ల ను రిపేర్ చేయాలని, డ్యామేజ్ ఉన్న చోటా సిమెంట్స్ చేయించాలని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ జిహెచ్ఎంసి అధికారులకు ఆదేశించారు. దీనితో అధికారులు ఆయా రోడ్లను గుర్తించి గుంతలను సిమెంట్,తారుతో పూడ్చారు. ఈ కార్యక్రమంలో జీ హెచ్ ఎం సీ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ డిఈ అఖిల్, ఏఈ ఆశ గారు వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, సీనియర్ నాయకులు టిప్పుయాదవ్, మధు గౌడ్,బీసీ సెల్ అధ్యక్షుడు మట్టి శ్రీనివాస్,మల్లేష్ యాదవ్, బురి యాదగిరి పాల్గొన్నారు.



# జన్నేపల్లి - చిక్లీ రోడ్డులో భారీగా అల్పాజోలం పట్టివేత



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

నిజామాబాద్ జిల్లా జన్నేపల్లి –చిక్లీ రోడ్డుపై ఆటోలో గుట్టుచప్పుడు గాకుండా తరలిస్తున్న అల్ప్రాజోలం ను ఎక్సైజ్ ఎన్ పోర్స్ మెంట్ సిబ్బంది చాకచక్యంగా పట్టుకున్నారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి.సోమిరెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 10న జన్నేపల్లి నుంచి చిక్లీవెళ్లే మార్గంలో తనిఖీలో జరపగా ఆటోలో అల్ప్రాజోలం తరలిస్తున్న కొంపల్లి వెంకట్ గౌడ్ అనే వ్యక్తి తాను రుద్రూరుకు చెందిన రాజాగౌడ్ నుంచి తీసుకువచ్చినట్లు విచారణలో తెలిపారని ఎక్సైజ్ సిఐ స్వప్న ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్సైజ్ డిసికి వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు చిక్లీ జన్నేపల్లి నుంచి చిక్లీ రోడ్డులో జరిపిన సోదాలో ఆటోలో తరలిస్తున్న అనుమానిత మత్తు పదార్థాన్ని స్వాధీనం చేసుకుని తనిఖీ చేయగా వీరివద్ద నుంచి 1.113 కెజీల అనుమానిత అల్ప్రాజోలం, 10.090 కెజీల తెల్లని పదార్తం లభించిందని, వీటిని పరిశీలించగా క్లోరెల్ హైడ్రేట్ గా తేలిందని తెలిపారు. ఇది కూడా కల్లులో కలిపే మరోరకమైన మత్తు పదార్థంగా నిర్ధారించినట్లు తెలిపారు. అనంతరం రుద్రూరులో రాజాగౌడ్ ఇంటిలో సోదాలు చేయగా ఎలాంటి మత్తు పదార్థాలు లభించలేదని తెలిపారు. అయినప్పటికీ కొంపల్లి వెంకట్ గౌడ్ ఇచ్చిన సమాచారం ఆధారంగా రుద్రూరుకు చెందిన బొంబాయి రాజాగౌడ్ ను కూడా తదుపరి చర్యల నిమిత్తం అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ సోదాలో ఎన్ఫోర్స్ మెంట్ సిఐ స్వప్న ఆధ్వర్యంలో బి.రాంకుమార్, అవినాష్, ఉత్తం, భోజన్న, రాజన్న, రాంబచన్, నారాయణ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ లు భూమ్మ, శ్రీను ప్రసాద్, సాయి పాల్గొన్నారు.

# బీసీలకు న్యాయం చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్

అక్షర విజేత ఖమ్మం:



బీసీలకు న్యాయం చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తోనే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. గతంలో, ఇప్పుడు, ఎప్పుడు కూడా బీసీలకు న్యాయం చేసే దమ్మున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. పీసీసీ అధ్యక్షుడిగా, పదవులను ఇవ్వడంలోనైనా, సంక్షేమం విషయంలోనైనా బీసీలకు న్యాయం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేన న్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశానికే ఆదర్శం అని కొనియాడారు. బీసీ కులాలు రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు తెలియజేయాలని కోరారు. సీఎం ఎనుముల రేవంత్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గానికి, శాసనసభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

అక్షర విజేత, చొప్పదండి

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయుటకు మంత్రి మండలి నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి చొప్పదండి శాసనసభ్యులు డా.మేడిపల్లి సత్యం చిత్రపటానికి పాలాభిషేకం చేసారు అనంతరం పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటి స్వరూప ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పించుటకు ఆర్డినెన్స్ తీసుకొస్తున్న ప్రజా ప్రభుత్వానికి అందరి ఆశీస్సులు ఉండడంతో పాటు కాంగ్రెస్ పార్టీ బలపర్చిన బిసి అభ్యర్థులను గెలిపించి నిబద్ధతో పరిపాలన అందిస్తున్న రేవంత్ రెడ్డి కి బహుమతిగా ఇవ్వాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్,పట్టణ అధ్యక్షులు నిజనపురం చందు,మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ భూంరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పేరుమండ్ల గంగయ్య గౌడ్,మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్, మాజీ ఎంపీపీ వొల్లల కృష్ణాహరి,మాజీ పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్,ఆత్మ చైర్మెన్ గుర్రం రాజేందర్ రెడ్డి,నాయకులు గుర్రం రమేష్,కడారి శంకర్, మునిగాల చందు, తాళ్ళపెల్లి శ్రీనివాస్, తౌడేటి దేవిడ్,మావురపు రాములు,దుస కైలాషపతి,నేరుమట్ల మల్లేశం,మార్కెట్ డైరెక్టర్స్ ఈర్ల స్వామి, పెరుమండ్ల రవీందర్,పతిపాక నరేష్, చుప్ప శ్రీనివాస్, చిలుముల స్వప్న, గర్శకుర్తి సునీత,గ్రామ శాఖ అధ్యక్షులు సత్తు శ్రీనివాస్,మారం శ్రీనివాస్,పేరుక శ్రీనివాస్,హన్మంతు రెడ్డి,మచ్చ రమేష్,అనుమాండ్ల సత్యం పెద్ది శ్రీనివాస్,పాలురి ప్రసాద్, కొట్టే చంద్రయ్య, కళ్యాణపు శ్రీనివాస్ నల్లాల అఖిల్,చన్ పాషా,బండారి రాజేష్,చాంద్ పాషా,నెల్లి సంతోష్ బోడిగె తిరుపతి, పిట్టల వెంకటేష్,నూనె శేఖర్, రవీందర్ రెడ్డి,నూనె చందు,రాజన్నల తిరుపతి,వెల్మ తిరుపతి రెడ్డి ,నరుకుల్ల గంగరాజు,చీకట్ల గంగారాజు,జక్కుల జనార్దన్,జహంగీర్, రజాక్ నాయకులు



# శివార్ వెంకటాపూర్‌లో కనుల పండుగగా ఊరంతా బోనాలు

గ్రామ దేవతలకు బోనాలు చేసి మొక్కులు చెల్లించుకున్న ప్రజలు





అక్షర విజేత గజ్వేల్:

మర్కూక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో శనివారం రోజు ఊరంతా కలిసి గ్రామదేవతలకు బోనాలు ఘనంగా నిర్వహించారు.ముందుగా బొడ్రాయికి జల కడవలతో జలాభిషేకం నిర్వహించారు.పెద్దమ్మ తల్లికి,పోచమ్మ గుడి,ముత్యాలమ్మ,కనకదుర్గమ్మ దేవాలయాలకు బోనాలు డప్పు చప్పులతో పోతురాజులతో నృత్యాలు చేస్తూ అత్యంత వైభవంగా నిర్వహించారు.శివారు వెంకటాపూర్ గ్రామం ఒక్కసారిగా ఆధ్యాత్మిక వాతావరణంగా భక్తులతో కిటకిటలాడింది.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు తుమ్మల కనకయ్య ముదిరాజ్ మాట్లాడుతూ ఊరంతా కలిసి గ్రామ దేవతలకు బోనాలు తీయడం ఎంతో ఆనందంగా ఉందని,గ్రామ ప్రజలు,పాడిపంటలు చల్లగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘము అధ్యక్షులు గుర్రాల స్వామి,పుట్ట బాల్ నర్సయ్య,కిష్టయ్య,గుర్రాల సత్తయ్య,పుట్ట సత్యనారాయణ,పుట్ట దయానంద్,సతీష్, జహంగీర్,ప్రవీణ్,కుమార్, కర్ణాకర్,బాబు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం పట్టణం నందు ఘనంగా విశ్వ గురుపౌర్ణమి వేడుకలు

"స్ఫూర్తి కుటుంబం -తెలంగాణ ట్రస్ట్ "






అక్షర విజేత ఖమ్మం:-

ఆధ్యాత్మిక గురువు గురు విశ్వస్ఫూర్తి స్థాపించిన స్ఫూర్తి కుటుంబం-తెలంగాణ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలోని రోటరీ నగర్ ప్రాంతంలో గల ఎస్.ఆర్. ఫంక్షన్ నందు వారి భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గవర్నమెంట్ మెడికల్ కాలేజి వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి. సరిత ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభోపన్యాసం చేసారు. సభనుద్దేశించి మాట్లాడుతూ, "ఇతరుల భావాలను అర్థం చేసుకుని, సానుభూతితో వారికి సహాయం చేయాలనే ఆలోచనను కలిగించే భావమే - మానవత్వం. కానీ సామజిక వాస్తవిక పరిస్థితులు దానికి విరుద్ధంగా ఉండి, పరస్పర అనుమానం, అవమానం, అహంకార, శతృభావం వంటివి, మనిషికి వారసత్వంగా వస్తున్నాయి. వాటి ఫలితంగా మనిషి నైతిక పతనం చెందుతూ, మానవ సమాజం వినాశనం వైపు వడివడిగా అడుగులు వేస్తుంది. మనిషిలో పశుత్వాన్ని, క్రూరత్వాన్ని తొలగించి, మానవ సహజ తత్వమైన మానవత్వాన్ని మనిషిలో నాటడమే దీనికి ఏకైక పరిష్కారం. మనిషిలో మానవత్వం - సమాజంలో ఆత్మీయతా భావం స్థాపించడమే లక్ష్యంగా, శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి వారు, వారి జీవితాన్ని మానవ జాతికి అంకితం చేసారు" అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మరొక ఆత్మీయ అతిథి ఖమ్మం డిస్ట్రిక్ట్ హెల్త్ ఆఫీసర్ డా. రాజశేఖర్ మాట్లాడుతూ, " మనిషిలో మానవత్వం పెంపొందించడానికి , అలాగే ఆధ్యాత్మికంగా ప్రస్థానం సాగించడానికి "ధ్యానమనోప్రస్థాన (ఆసన - ప్రాణాయామ -ధ్యాన) సాధనను గురు విశ్వస్ఫూర్తి సూత్రీకరించి మానవాళికి మార్గోపదేశం చేస్తున్నారు. ఇలాంటి గురువు దొరకడం జన్మ ధ్యన్యతే" అని తెలియజేసారు. అలాగే ఈ కార్యక్రమాలలో మరొక వైద్యాధికారి డా. డి. రామారావు కూడా ప్రసంగిస్తూ "మానవులంతా మానవతతో, వసుధైక కుటుంబంగా "గ్లోబల్ మానవతా స్ఫూర్తిని నెలకొల్పడమే ధ్యేయంగా, ఈ ట్రస్ట్ అవిరామ కృషి చేస్తుంది" అని తెలియజేసారు. ఈ గురు పౌర్ణమి కార్యక్రమంలో 300 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోట్రస్టీ జె. వెంకటేశ్వరరావు, ట్రస్ట్ జోనల్ ఇంచార్జి ఎన్. రవికుమార్ లతో పాటు,, కె. వెంకటేష్, కె. రాధాకృష్ణ, శ్రీకళా రెడ్డి, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.



# ఉజ్జయిని మహంకాళీ బోనాల జాతర

సికింద్రాబాద్ లో ట్రాఫిక్ ఆంక్షలు,దారి మళ్లింపు







అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:

సికింద్రాబాద్ లో ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు పోలీసులు స్పష్టం చేశారు. ఈనెల 13వ తేదీన అమ్మవారి బోనాల జాతర సందర్భంగా భక్తుల పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు ఉన్నాయని గుర్తించిన అధికారులు ఈ ఆంక్షలు విధిస్తున్నట్లు పోలీసులు స్పష్టం చేశారు. ఈ నెల 13వ తేదీ అర్ధరాత్రి 12 గంటలు మొదలు మధ్యాహ్నం 3గంటల వరకు పలు రోడ్లు మూసి వేస్తున్నట్లు తెలిపారు.సికింద్రాబాద్ పరిధిలో 13 ప్రాంతాల్లో ట్రాఫిక్ వాహనాల మళ్లించినట్లు ట్రాఫిక్ పోలీస్ లు తెలిపారు. సికింద్రాబాద్, మహంకాళి దేవాలయం చుట్టూ సుమారు రెండు కిలోమీటర్ల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయన్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు త్వరగా బయలుదేరాలని సూచించారు.

**ట్రాఫిక్ రద్దీ జంక్షన్లు**

1) కర్బలా మైదాన్, 2) రాణిగంజ్, 3) ఓల్డ్ పిఎస్ రాంగోపాల్‌పేట్, 4) ప్యారడైజ్, 5) సిటిఓ, 6) ప్లాజా, 7) ఎస్‌బిఐ ఎక్స్ రోడ్, 8) వైఎంసిఏ ఎక్స్ రోడ్లు, 9) సెయింట్ జాన్స్ రోటరీ, 10) సంగీత్ ఎక్స్ రోడ్, 11) పాట్నీ ఎక్స్ రోడ్, 12) పార్క్ లేన్, 13) బాటా, 14) ఘాస్‌మండి ఎక్స్ రోడ్లు, 15) బైబిల్ హౌస్, 16) మినిస్టర్స్ రోడ్,17) రసూల్‌పురా ప్రాంతాల్లో ట్రాఫిక్ అధికంగా ఉంటుందని వాహనదారులు ప్రత్యామ్నాయ దారిలో ప్రయాణం చేసి వారి గమ్యం స్థానాలకు చేరాలని సూచించారు. సికింద్రాబాద్ నుండి పలు ప్రాంతాలకు వెళ్లాలన్న, పలు ప్రాంతాల నుండి సికింద్రాబాద్కు రావాలన్న కొన్ని దారులను మళ్లించినట్లు స్పష్టం చేశారు. ప్రయాణికులు ఈ ట్రాఫిక్ ఆంక్షలు,ట్రాఫిక్ మళ్లింపును గుర్తించాలని కోరారు. ప్రయాణ సమయంలో ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే, ప్రయాణికులు ట్రాఫిక్ హెల్ప్ లైన్ 9010203626 కు కాల్ చేయాలని సూచించారు.

# కామ్రేడ్ బాశెట్టి గంగారాం 19 వర్ధంతి

## నివాళులర్పించిన కమ్యూనిస్టు నాయకులు

అక్షర విజేత బెల్లంపల్లి

బెల్లంపల్లి పట్టణంలో భాశెట్టి గంగారం విజ్ఞాన్ భవన్ లో పట్టణ సహాయ కార్యదర్శి కామ్రేడ్ బొల్లం తిలక్ అంబేద్కర్ అధ్యక్షతన కామ్రేడ్ బాశెట్టి గంగారాం 19వ వర్ధంతి నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చిప్ప నరసయ్య ఐఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ కామ్రేడ్ బాశెట్టి గంగారం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిప్ప నరసయ్య మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో ప్రధానమైనటువంటి భూమిక గంగారం గారు పోషించారు అలాగే గిరిజన ఆదివాసి గోండు మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజానీకానికి విప్లవకారుడైనటువంటి కొమరం భీమ్ ను పోలీసులకు పట్టిచ్చినటువంటి విప్లవ ద్రోహి మడావి కుద్దు ను ఆనాటి భారత కమ్యూనిస్టు పార్టీ నిర్ణయం మేరకు గొరిల్లా కమాండర్ అయినటువంటి గంగారం మడావి కుద్దును మట్టి కరిపించడం జరిగింది, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు గంగారం మూడు దఫాలు జిల్లా కార్యదర్శిగా వ్యవహరించారు, అని వారన్నారు, మరియు బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ గారు మాట్లాడుతూ 1962 నుండి 1965 వరకు ఎమ్మెల్సీగా గంగారం సేవలందించారని గుర్తు చేశారు, బెల్లంపల్లి డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ గా బెల్లంపల్లి ప్రజానీకానికి ఎనలేని సేవ చేశారని వారు తెలిపినారు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్ మాట్లాడుతూ పోశెట్టి మరణాంతరం జరిగినటువంటి ఎన్నికల్లో భారీ మెజారిటీతో గంగారం ఘన విజయం సాధించి ఆసిఫాబాద్ ప్రెసిడెంట్ గా పదవి చేపట్టడం జరిగిందన్నారు గంగారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సెంట్రల్ చీఫ్ వైస్ ప్రెసిడెంట్ గా పదవులను అలంకరించారని సింగరేణి కార్మికుల అక్రమ చార్జిషీటు లకు మరియు అక్రమ డిస్మిస్ లకు వ్యతిరేకంగా కన్సోలేషన్ ప్రొసీడింగ్ ద్వారా డిస్మిస్ అయిన కార్మికులకు తిరిగి ఉద్యోగాలు ఇప్పించిన ఘనత గంగారం అని, 1952 నుండి 1982 వరకు న్యాయ పోరాటం ద్వారా బెల్లంపల్లి చంద్రవెల్లి గ్రామ ప్రజానీకానికి ఓటు హక్కు ప్రసాదించి మొట్టమొదట సర్పంచ్ గా భారత కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిని గెలిపించిన ఘనత గంగారం గారిది, అని కనుక యావత్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు గంగారం దయనందిన జీవితం కోసం తెలుసుకుని ప్రజాసేవకై నిత్యం వారు పరితంపించిన్న తీరుతెన్నులను ఆదర్శప్రాయంగా తీసుకొని ప్రజా నిస్వార్ధ సేవకు కంకణ బద్ధులై నిత్యం ప్రజా పోరాటాలను నిర్మించడంలో ముందు వరుసలో ఉండాలని ఏఐటీయూసీ మరియు భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు పునికి పుచ్చుకోవాలని కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, బికేఎంయు జిల్లా కార్యదర్శి గుండా చంద్రమాణిక్యం, ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి కొండు బాణేష్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు బొల్లం సోనీ, పట్టణ కౌన్సిల్ సభ్యులు గోలేటి రాజలింగు, బండారి శంకర్, బూర్ల సమ్మన్న, గుండా ప్రశాంత్, నస్పూరి సందీప్, నాయకులు గుండా శంకర్, కొండు సాయికుమార్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించడం జరిగినది




## చెడు వ్యసనాలకు లోనై ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్న యువత

దొంగతనం చేసి పట్టుబడ్డ యువకుడు
అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించిన చొప్పదండి పోలీసులు



అక్షర విజేత, చొప్పదండి

ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ చెడు వ్యసనాలకు లోనై రాగంపేట గ్రామానికి చెందిన కొలిపాక మధు కుమార్ అనే యువకుడు వివిధ చెడు వ్యసనాలకు బానిసై ఉచిత డబ్బు సంపాదించాలని కోరికతో ఆన్లైన్ లో బెట్టింగ్ యాప్స్ వాడుకుంటూ డబ్బు సరిపోకపోవడంతో దొంగతనం చేయాలని అనుకుని రాగంపేట గ్రామంలోని కొమురయ్య ఇంటిలో తేదీ 8 జూలై 2025 రోజున పట్టపగలు ఇంటిలో ఎవరు లేని సమయంలో లోపలికి ప్రవేశించి తాళం వేసి ఉన్న బీరువాను పగలగొట్టి అందులో దాచి ఉంచిన ఒక తులం బంగారం మరియు 22 వేల రూపాయల నగదు దొంగిలించి నాడు అదే రోజు ఫిర్యాదు తీసుకున్నటువంటి చొప్పదండి ఎస్ఐ తమ సిబ్బంది తో దర్యాప్తు నిర్వహించి శనివారం ఇట్టి వ్యక్తిని సీసీ కెమెరాల ద్వారా గుర్తించి అదుపులోకి తీసుకోవడం జరిగింది. అరెస్ట్ అయిన యువకుడి నుండి బంగారం మరియు డబ్బులు రికవరీ చేసి, అతన్ని న్యాయ స్థానం నందు హాజరుపరచడం జరిగినది ఇట్టి సందర్భాన్ని పురస్కరించుకొని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ ప్రదీప్ కుమార్ యువతకు మంచి ఆలోచన సరళి పెంపొందించుకోవాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అదేవిధంగా గ్రామాలలో మరియు ప్రధానమైనటువంటి కూడలిలో గ్రామ ప్రజలు మరియు ఇతర సంఘాల సహకారంతో తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఇట్టి కేసు దర్యాప్తులో పాల్గొని నిందితున్ని చాకచక్యంగా పట్టుకున్న చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డిని మరియు సిబ్బంది ఏ ఎస్ ఐ సమ్మయ్య, అనిల్ కుమార్, బి శ్రీధర్ మరియు ఎండి ఖలీఫాలను లను అభినందించడం జరిగినది

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేసిన..బండారు



అక్షర విజేత ఎర్రుపాలెం:

పేదల కల సహకారం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇంద్రమ్మ ఇండ్ల నిర్మాణ మంజూరు పత్రాలను హట్టహాసంగా విడుదల చేయటం జరిగింది. ఎర్రుపాలెం మండల పరిధిలోని మామునూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు లబ్ధిదారులకు గురువారం మంజూరు పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదలను మభ్యపెట్టి మోసం చేసి ఆర్భాటంగా నిర్మాణాలు చేపట్టి దగా చేసిందని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తూ పేదల సొంతింటి కల నెరవేర్చి దిశగా అడుగులు వేసిందని సంతోషం వ్యక్తం చేశారు. లబ్ధిదారులు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పటిష్టంగా ఇంటి నిర్మాణాలు చేపట్టి దృఢత్వంతో ఉండే విధంగా నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,కార్యదర్శి నరేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు సంఘపు కృష్ణ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు గంతాల లక్ష్మణరావు,కోట సురేష్ బాబు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## గాంధీ ఆసుపత్రిలో పేదలకు ఆహార పంపిణీ

గుంజి సంతోష్ కుమార్ వడ్డేరాజ్ ను అభినందించిన పలువురు నేతలు.

అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:



యువ న్యాయవాది, సికింద్రాబాద్ బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, మరియు టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుంజి సంతోష్ కుమార్ వడ్డేరాజ్ తన జన్మది నాన్ని పురస్కరించుకుని, వారి అనుచరులతో కలిసి, గాంధీ ఆసుపత్రిలో పేద రోగులకు, పేద ప్రజలకు, ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సామాజిక సేవ పట్ల నిబద్ధతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంపై పలువురు ప్రశంసలు కురిపించారు. బోయిన్ పల్లి ప్రభుత్వ బాలుర పాఠశాలలో చదివి విద్యా ర్థి నాయకత్వంలో రాణించిన ఆయన స్వాత^హగ పేద కుటుంబ నేపథ్యం నుండి వచ్చిన వ్యక్తి సంతోష్ కుమార్ వడ్డేరాజ్. ఇటువంటి యువ న్యాయవాదులు సమాజానికి, న్యాయస్థానాలకు ఎంతో అవసరమని న్యాయవృత్తిలో ఉంటూనే సమాజ సేవకు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఆయన చేస్తున్న కృషి ఇతర యువ న్యాయవాదులకు ఆదర్శప్రాయమని పలువురు ప్రముఖు లు కొనియాడారు. గుంజి సంతోష్ కుమార్ వడ్డేరాజ్ గతంలో కూడా పలు సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. న్యాయ సహాయం అవసరమైన వారికి అండగా నిలవడమే కాకుండా, సమాజంలో పేదలకు సహాయం అందించడంలో ముందుంటున్నారు. ఇటువంటి యువ న్యాయవాదులు తమ వృత్తి నైపుణ్యాన్ని సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగించడం శుభపరిణామం అని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సంతోష్ కుమార్ స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## కీరవారిగూడెంలో నూతనంగా ఎంఆర్పిఎస్,ఎంఎస్ఎఫ్ కమిటీలు ఎన్నిక



అక్షరా విజేత గరిడేపల్లి

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలను సార%శీ జిల్లా, మండల, మరియు గ్రామ నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుంది గరిడేపల్లి మండల పరిధిలోని కితవారిగూడెం లో ఎం ఆర్ పి ఎస్ నూతన కమిటీ ఎన్నిక

సూర్యాపేట జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ ఇన్చార్జి ,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ అధ్యక్షతన నూతన కమిటీలను వేయడం జరుగుతుంది. శనివారం అనగా 12-07-2025 న గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో గరిడేపల్లి మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు కొత్తపల్లి రవి మాదిగ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండల కో కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న మాదిగ ఉపాధ్యక్షులు దురే వినోద్, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు పోలేపల్లి రాంబాబు, అధికార ప్రతినిధి అభిషేక్ , ప్రచార కార్యదర్శి కడప వీరస్వామి,మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు ఆలపల్లి శేఖర్,కొత్తపల్లి పవన ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీలో కీతవారిగూడెం నూతన ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షుడిగా పిడమర్తి రవి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షుడిగా బండారు నాగుల మీరా,ఇంద్రపల్లి రాంప్రసాద్ లను, ప్రధాన కార్యదర్శిగా గుండెపంగు నరేష్ , సహాయ కార్యదర్శిగా కడప నాగరాజ్ , కోశాధికారిగా బండారు నరసింహ, సోషల్ మీడియా సాయి సైదులు , అధికార ప్రతినిధి గోపాల్ దాస్ హుస్సేన్, ప్రచార కార్యదర్శి అమరవరపు సుధాకర్, గౌరవ అధ్యక్షులుగా బండారు బిక్షం,సలహా దారులుగా పిడమర్తి సైదులు, పిడమర్తి హుస్సేన్, బండారు అంజి, సైదులు, అంజయ్య, అలాగే ఎమ్మెస్పి అధ్యక్షులు బండారు రమేష్ను,ఉపాధ్యక్షులుగా పిడమర్తి గురుస్వామిని,ప్రధాన కార్యదర్శిగా పిడమర్తి మహేష్ను, ప్రధాన కార్యదర్శి పిడమర్తి మహేష్, అధికార ప్రతినిధి బండారు గోపి, కోశాధికారి పిడమర్తి శ్రీను, పిడమర్తి సైదులు, బండారు విజయ్ అలాగే ఎమ్మెస్ ఎఫ్ అధ్యక్షుడు బండారు వేణు, ఉపాధ్యక్షుడు నకిరేకంటి రవి, ప్రధాన కార్యదర్శి పిడమర్తి మహేష్,కన్వీనర్ కడప అనిల్, కో కన్వీనర్ పెడమర్తి పవన్,కార్యవర్గ సభ్యులుగా కడప వీరబాబు, అమరవరపు పరశురాం, పెడమర్తి వెంకన్న బండారు సైదులు,బండారు చంద్రయ్య ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మేధావులు, మహిళలు, యువకులు విద్యార్థులు మొదలైన వారు పాల్గొనడం జరిగింది.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి పరచాలి.

బిజెపి జిల్లా కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ పొట్టి రాములు.
బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ, న్యాయవాది పొట్టి శ్రీనివాస్.
శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ లో గల శ్రీ స్వయంభు లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ప్రతి శనివారం నిర్వహించే అన్నదానంలో భాగంగా శనివారం బిజెపి జిల్లా కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ పొట్టి రాములు, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ, ప్రముఖ న్యాయవాదులు పొట్టి శ్రీనివాస్ సోదరుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి రాములు మాట్లాడుతూ లక్ష్మీ నరసింహ స్వామి చాలా మహిమాన్వితమైన దేవుడని ప్రతి శనివారం ఒక జాతరల అశేష సంఖ్యలో ప్రజలు భక్తులు స్వామివారి దర్శనాలు చేసుకోవడం నిజంగా సంతోషించదగ్గ విషయమని అన్నారు. భక్తులు ప్రజలందరూ కలిసి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలని, అదేవిధంగా భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు.

## భారతీయ జనతా పార్టీలో 70 మంది చేరిక



అక్షర విజేత దేవరకొండ

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు ఆకార్షితులై దేవరకొండ మండలం ఉమ్మడి కొండ భీమనపల్లి గ్రామపంచాయతిలో కాంగ్రెస్,బి ఆర్ఎస్ పార్టీలనుండి 70మంది కార్యకర్తలుబీజేపీ దేవరకొండ మండల అధ్యక్షుల నేనావత్ రాము నాయక్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగినది. పార్టీలో చేరినవారిలో హన్మంతు, దేవుజి, సేవాలాల్, రమేష్, పాండు, సాయి, చిన్న విజయ్, జ్యోతి, లలిత, అరుణ, శివా, మల్లేష్, శ్రీను, హరి, నరేష్, బద్దు, మోతిలాల్, తదితరులు ఉన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసినా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ కుమార్ పార్టీలో చేరినవారికి పార్టీ కండువా కప్పి సాధారంగా అవ్వహానించారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము లో భారతీయ జనతా పార్టీ రోజురోజుకి పుంజుకుంటుదని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటిఇంటికి చేరావేయాలని రాబోవు రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలోని ప్రతి గ్రామా పంచాయతీ లో కాషాయపు జండా ఎగారావేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్రా ఉపాధక్షులు అంకూరి నర్సింహా, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి నేనావత్ వినోద్ రాథోడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నమోని రాములు, నల్గొండ జిల్లా బీజేపీ ఉపాధక్షులు వనం నరేందర్ రెడ్డి, నల్గొండ జిల్లా ఎస్టి మోర్చా ప్రధాన కార్యదర్శి... నేనావత్ అంజి నాయక్, గుండాల అంజయ్య, జల్ద భాస్కర్, రెడ్డి శంకర్, వద్యా బిక్షపతి జాదవ్, దేవరకొండ మండల బీజేపీ ఉపాధక్షులు వద్యా రవీందర్, కొర్ర లచ్చిరాం నాయక్,నేనావత్ జైరాం నాయక్, శంకర్ నాయక్, పాత్లావత్ పాల్గొన్నారు.

## జమలాపురం శ్రీవారికి మొక్కులు చెల్లించుకున్న భక్తులు

అక్షర విజేత ఎర్రుపాలెం:

తెలంగాణ తిరుపతిగా పేరొందిన జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని శనివారం భక్తుల దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. వేద పండితులు ప్రాతః కాల అర్చనలు చేసి అమ్మవారిని స్వామివారిని పల్లకీలో మేళతాళాలతో తోడుకొని వచ్చి నిత్య కళ్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మహిళలు భక్తి ప్రబత్తులతో పొంగలి పొంగించి స్వామివారికి నివేదించారు. స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు అన్నపూర్ణ సత్రంలో అన్నదానం గావించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఈవో కొత్తూరు జగన్మోహన్రావు, ప్రధానార్చకులు శ్రీనివాస్ శర్మ, ఆలయ పర్యవేక్షకురాలు కె విజయ కుమారి,అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## పేదలకు చూపును తిరిగి ఇచ్చిన శ్రీగణేష్ ఫౌండేషన్ 153 మందికి కళ్లజోళ్ల పంపిణీ

అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:




శ్రీగణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సౌజన్యంతో బోయిన్ పల్లి పెన్షన్ లైన్ లో ఇటీవల కంటి పరీక్షలు చేయించిన వారిలో అవసరమైన 153 మందికి శనివారం పెన్షన్ లైన్ లోని వాలీబాల్ గ్రౌండ్ లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ కుమారుడు, శ్రీగణేష్ ఫౌండేషన్ నిర్వాహకులు ముకుల్ ఆధ్వర్యంలో కళ్ళజోళ్ళ పంపిణీ చేశారు. కళ్ళజోళ్ళ పంపిణీ అనంతరం ముకుల్ మాట్లాడుతూ సమాజ సేవతోనే సంతృప్తి వస్తుందని, తన తండ్రి చెప్పిన బాటలోనే పేద ప్రజలకు సహాయం చేయాలని నిర్ణయించుకున్నానని, తన తండ్రి స్థాపించిన శ్రీగణేష్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, ఇటీవల మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించి కంటి పరీక్షలు నిర్వహించామని, వారిలో అవసరమైన వారికి కళ్ళజోళ్ళ పంపిణీ చేపట్టామని చెప్పారు. కళ్ళ ఆపరేషన్ అవసరమైన వారికి కూడా ఇటీవల కొంతమందికి ఆపరేషన్ చేయించామని, మిగతా వారికి కూడా ఆపరేషన్ అవసరమైతే చేపించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. మా శ్రీగణేష్ ఫౌండేషన్ కు సహకరిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులకు కూడా కృతజ్ఞతలు తెలుపుతున్నానని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్, మారుతి గౌడ్, బల్వంత్ రెడ్డి, బంగారు సదానంద్ పాల్గొన్నారు.

## దేవరకొండ పెన్షనర్స్ భవనంలో కార్యవర్గ సమావేశంలో పుట్టినరోజు వేడుకలు



అక్షర విజేత దేవరకొండ

దేవరకొండ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం దేవరకొండ యందు తాటిశెట్టి నరసింహ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగినది. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి మాట్లాడుతూ ఉద్యోగులకు, పెన్షనర్సులకు ప్రభుత్వం హెల్త్ కార్డుపై కార్పొరేట్ వైద్యశాలలో సేవలు అందించాలని, మా వంతుగా 1%రూపాయలు అందజేయుటకు సమ్మతించామని అన్నారు.ప్రభుత్వం త్వరలో అమలు చేయాలని కోరినారు.అనంతరం కోశాధికారి పంగనూరు లింగయ్య జూన్ నెల ఆర్థిక నివేదిక ప్రవేశపెట్టి ఆమోదం పొందినారు.తరువాత సీనియర్ సభ్యులు వనం చంద్రమౌళి 75వ పుట్టినరోజు వేడుక ఘనంగా నిర్వహించడం జరిగినది. అనంతరం వారు హాజరైన కార్యవర్గం, కార్యవర్గ సభ్యులకు, సభ్యులకు పసందైనా భోజనాలు ఏర్పాటు చేసినారు.ఈ కార్యక్రమంలో సహ అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్, పడమటి శాంతకుమారి, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్ కార్యవర్గ సభ్యులు పాలుగోన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ నియామకం



అక్షర విజేత దేవరకొండ

దేవరకొండ మండలం కొమ్మేపల్లి గ్రామంకి చెందిన సామాజికవేత్త జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ను బీసీ ఉద్యమ నేపథ్యాన్ని గ్రహించి గత 25 సంవత్సరాలుగా వివిధ ఉద్యమ సంస్థల్లో పని చేస్తూ బీసీ ఉద్యమాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తూ గ్రామస్థాయి నుంచి నియోజకవర్గస్థాయిలో బీసీ కమిటీల నిర్మాణం, తన అనుభవాన్ని గుర్తించి.జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీ రాజ్యసభ ఆర్ కృష్ణయ్య నల్గొండ జిల్లాలోని నాగార్జునసాగర్, నకిరేకల్, నియోజకవర్గాలు సూర్యపేట జిల్లాలోనితుంగతుర్తి నియోజకవర్గం ఆర్గనైజేషన్ కమిటీ ఇన్చార్జిలుగా నియామకం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ నియామకం ఉత్తర్వులు జారీ చేసినందుకుగాను వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, దేవరకొండతో పాటు ఈ మూడు నియోజకవర్గాలలో బీసీలను చైతన్య పరుస్తూ సంస్థాగత నిర్మాణం కమిటీల ఏర్పాటు, చట్టసభల్లో రిజర్వేషన్, స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లపై పోరాటం చేస్తూ సాధన దిశగా ముందుకు వెళ్తానని సామాజికవేత్త జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ తెలియజేశారు.

## నాగారం లో జై నాయిబ్రాహ్మణ సహకార సంఘం నూతన కమిటీ ఎన్నిక

-నూతన అధ్యక్షుడిగా రెండవ సారి బాలకిషన్ (బాలు)నాయి..
-నాగారం పెద్దలకు, నాయి బ్రాహ్మణ స్థానిక పెద్దలకు కృతజ్ఞతలు- బాలు నాయి..

అక్షర విజేత, కీసర నాగారం:



మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ పరిధిలో జై నాయిబ్రాహ్మణ సహకార సంఘం ఎన్నికలు ఎలక్షన్ల ను తలపించాయి. ఆహ్లాదకరమైన పోటీ తో బాలకిషన్ (బాలు) గెలుపు ఖరారు అయింది.ఎలక్షన్ నిర్వహణ అధికారులుగా సంఘం స్థానిక హానరబుల్ అధ్యక్షులు పి.వీరేశ్ నాయి, పి,నరసింహ్మా, పి.వెంకటేష్, బి.శంకర్ లుగా ఎన్నుకొని వీరి ఆధ్వర్యంలో బ్యాలెట్ పేపర్ల మాదిరిగా 40 మంది సభ్యుల ఓటరు లిస్టు తో ప్రశాంతంగా ఎలక్షన్ చేసుకొని అధ్యక్షులుగా బాలకిషన్,కార్యదర్శిగా తుకారాం గెలుపొందినట్లుగా జై నాయిబ్రాహ్మణ సహకార సంఘం నాగారం దమ్మాయిగూడ రిజిస్టేషన్ నెంబర్ 107/2018 చేత కరారు చేయడం జరుగింది. గత 7సంవత్సరాల లోనూ సంఘం సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తూ,సంఘం ప్రముకులు చీఫ్ అడ్వైజర్ ఎన్.శంకర్ మరియు మిగితా సభ్యుల సహకారం తో సంఘం దిగ్విజయంగా మరియు నాగారం పెద్దల సహకారం తో ఈ రోజు 40 షాపు లకు పైగా ఏర్పడి,40 కుటుంబాలకు పైగా ఆర్థికంగా బలంగా స్థిరపడ్డాయి. అలాగే నాగారం స్థానిక నాయి బ్రాహ్మణుల ప్రోత్సాహం ఉందని అధ్యక్షుడు సంఘం ఫౌండర్ బాలకిషన్ అన్నారు. ఈ సందర్భంగా నాగారం పెద్దలకు,స్థానిక నాయి బ్రాహ్మణ పెద్దలు నరసింహ నాయి,కిషన్ నాయి, ఈ సంఘం గౌరవ అధ్యక్షులు పి.వీరేశ్ నాయి లకు అధ్యక్షులు బాలకిషన్ (బాలు)నాయి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్ నాయి,ప్రసాద్ నాయి, జెయింట్ సెక్రెటరీ వెంకటేష్ నాయి ,కోశాధికారి సాయికుమార్ నాయి,కో కోశాధికారి వంశీ నాయి,ఆర్గనైజర్ శేఖర్ నాయి, కో ఆర్గనైజర్ వేణు నాయి,అడ్వైజర్లు శంకర్ నాయి ,నరసింహ నాయి, జ్ఞానేశ్వర్ నాయి,బి శంకర్ నాయి,కార్యక్రమం లో జై నాయిబ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రైల్వే శాఖ ప్రత్యేక టూరిజం ప్యాకేజ్ "భారత్ గౌరవ్ టూరిస్ట్ ట్రైన్ "

**ఖమ్మం మీదుగా స్పెషల్ టూరిస్ట్ ట్రైన్**
**పివి వెంకటేష్ అసిస్టెంట్ మేనేజర్ ఐఆర్సిటిసి -టూరిజం.**







అక్షర విజేత ఖమ్మంః-

తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం జూలై 19 వ తేదీ నుండి జూలై 26 వ తేదీ వరకు ప్రత్యేక ప్యాకేజీని “భారత్ గౌరవ్ టూరిస్ట్ ట్రైన్” ద్వారా హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు ఐ ఆర్ సి టి సి టూరిజం అసిస్టెంట్ మేనేజర్ పి.వి. వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

**యాత్రకి సంబందించిన వివరాలు వెల్లడించారు.**

ప్యాకేజీ వివరాలు: దివ్యదక్షిణయాత్ర జ్యోతిర్లింగంతో ( ఎస్సీ జెడ్ బి జి 45):(తిరువణ్ణామలై, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, త్రివేంద్రం, తిరుచ్చి, తంజావూరు) ఈ యాత్ర జూలై 19 వ తేదీన ప్రారంభమై 26 వ తేదీ వరకు ఉంట్టుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14100, 3 ఏసీ ధర 22300, 2 ఏసీ ధర 29200 ఉంటుంది. యాత్ర సికింద్రాబాద్, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, మధిర, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా వెళ్తుంది.

సౌకర్యాలు: రైలు, బస్సు, హోటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, భోజనం మరియు రాత్రి భోజనం), వాటర్ బాటిల్ మరియు టూర్ ఎస్కాట్ సేవలతో సందర్శనా స్థలాలు, (అదనపు ఖర్చు లేదు), ప్రయాణ బీమా అలాగే రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగ ఉచితం. ప్రతి రైలు లో 639 మంది ప్రయాణికులు ఉంటారు. ప్రతి 70 మందికి ఇద్దరు కోర్డినెటర్లు అందుబాటులో ఉండి అన్ని సావకార్యాలు సమకురుస్తారు. కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ అలాగే రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701,9281495845,9281495843,9281030749 లకు సంప్రదించాలని. మరిన్ని వివరణలకు ఐ ఆర్ సి టి సి వెబ్సైట్ ని సంప్రధించాలని తేలిపారు. ఈ కార్యక్రమంలో టూరిజం మానిటర్లు ఎం శ్రీకాంత్, కె ప్రశాంత్ మరియు ట్రావెల్ ఏజెంట్లు పాల్గొనడం జరిగింది.

## మళ్లీ యూరియా కోసం రైతుల క్యూ లైన్లు

**ప్రభుత్వ పిఎసిఎస్ల ద్వారా పంపిణీ...**
**మరి ప్రైవేటు డీలర్ల సంగతేంది...**
**వాళ్లకు అలాట్ అయిన యూరియా బ్లాక్ క్కు వెళ్తుందా..?**
**నిగ్గు తేల్చాలని రైతుల డిమాండ్ ..**





అక్షర విజేత నల్లబెల్లి

రైతులకు మల్లి కష్టాలు ఆదిలోనే మొదలయ్యాయి. పంటను కంటికి రెప్పలా కాపాడుకోవడం ఒక ఎత్తు అయితే పంటకు బూస్టర్గా పనిచేసే యూరియా దొరకక, పట్టుకోవడం గగనమవుతుంది. యూరియా వచ్చిందంటే చాలు యూరియా కోసం రైతులు క్యూ కట్టి రెండు మూడు రోజులు ఒక బస్తా కోసం వెంపర్లాడిన సంఘటనలు జరిగాయి. ఇదే తంతు మళ్లీ నేడు వర్షం కాలం ప్రారంభం కాగానే మొదలవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పిఎసిఎస్ల ద్వారా, ఆగ్రోస్ ద్వారా ప్రభుత్వం పంపిణీ చేస్తున్నప్పటికీ మరి వివిధ కంపెనీలకు చెందిన ప్రైవేటు ఫర్టిలైజర్ షాప్ డీలర్లకు అలాట్ అయిన యూరియా ఎక్కడికి వెళుతుంది అక్కడ ఎందుకు ప్రతి రైతుకు యూరియా అందివ్వడం లేదని రైతులు వ్యవసాయ శాఖ తీరుపై దుమ్మెత్తి పోస్తున్నారు. ఇప్పుడిప్పుడే రైతులు మొక్కజొన్న, పత్తిలాంటి పంటలు వేసి యూరియా కోసం ఎదురుచూస్తున్న తరుణం లోనే యూరియా కొరత ఉండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరి నాట్లు వేస్తే ఇంకా యూరియా డిమాండ్ పెరుగనున్న నేపథ్యంలో మళ్లీ పాత రోజులు వచ్చాయని గత సంఘటనను గుర్తు చేస్తున్నారు.

**డీలర్లకు అలాట్ అయిన యూరియా ఎక్కడికెళ్తుంది...?**

వ్యవసాయ శాఖ అధికారులు పిఎసిఎస్ సొసైటీలకు, ఆగ్రోస్ సేవా కేంద్రాల ద్వారా యూరియాను పంపిణీ చేస్తున్నప్పటికీ ప్రైవేటు డీలర్లకు అలాటైన యూరియా ఎక్కడికెళ్తుంది, బ్లాక్ మార్కెట్ కు తరలుతోందా, అధిక రేటు పలుకుతుందా, లేదా యూరియా బస్తాకు మరేమైన పురుగుమందులు గుట్టు చప్పుడు కాకుండా కలిపేసి దగ్గర దగ్గర రైతులకు డీలర్లు అమ్ముతున్నారా అని రైతులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేటు ఫర్టిలైజర్ షాపులకు వచ్చిన యూరియా విషయంపై వ్యవసాయ శాఖ అధికారులు జిల్లా అధికారులు సమగ్ర విచారణ చేసి ఎక్కడికెళ్తుంది యూరియా అనేది పసిగట్టి చర్యలు తీసుకోకపోతే యూరియాను పెద్ద మొత్తంలో బ్లాక్ చేసే దందా నడుస్తుందని ఇది వ్యవసాయ శాఖ అధికారులు డీలర్లకు మద్దతు పలకడంతోటే ఇంతటి అఘాయిత్యానికి పాల్పడుతున్నారని పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**పిఎసిఎస్లో యూరియా బస్తా కావాలంటే నానో యూరియా తీసుకోవాల్సిందే**

వ్యవసాయ శాఖ అధికారులతో పాటు ప్రభుత్వం పిఎసిఎస్ ద్వారా ఆగ్రోస్ ద్వారా యూరియాని పంపిణీ చేస్తూనే నానో యూరియా కొనాల్సిందేనని గట్టిగా బలవంతంగా రైతులను కొనేలా చేస్తున్నారు. నానో యూరియా పంటలకు వాడితే లాభాలు జరుగుతున్నప్పటికీ రైతులకు అవగాహన లేకపోవడంతో అధికారులు పెట్టె ఇబ్బందుల వల్ల నానో యూరియా డబ్బాను కొనాల్సి వస్తుందని రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. యూరియాకు బదులు నానో యూరియాను స్ప్రే చేయడం ద్వారా యూరియా బస్తా ఎంతయితే ఫలితం ఇస్తుందో నానో యూరియా సైతం పంటలకు బలం చేకూరుస్తున్నప్పటికీ రైతులకు సరైన రీతిలో అవగాహన లేకపోవడంతో వ్యవసాయ శాఖ రైతుల చేతిలో అబాసు పాలవుతుందని పలువురు పేర్కొంటున్నారు.

## స్థానిక ఎన్నికలను వాయిదా వేయడానికే బిసిలకు రిజర్వేషన్ డ్రామా

అక్షర విజేత దేవరకొండ



దేవరకొండ విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ బిసిలకు రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదు కామారెడ్డి బిసి డిక్లరేషన్ లోపేర్కొన్న ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు బిసి ఉపకులాల వర్గీకరణ ఊసేలేదుఎంబిసి లకు మంత్రి వర్గం ఏర్పాటు ఏమైంది బీసీ బిల్లు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఘరానా మోసం చేస్తుంది. అఖిలపక్షం పెట్టకుండా ఏకపక్షంగా చేయడం బీసీలను అన్యాయం చేయడమే బిల్లు ఆమోదం కోసం కేంద్రం వద్ద రేవంత్ ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదుగతంలో బీహార్,రాజస్థాన్,కేరళ లో ఇలాంటి జీఓలు ఇస్తే కోర్టుల్లో నిలబడలేదు. తొమ్మిదో షెడ్యూల్ లో పెట్టకుండా 70 శాతం రిజర్వేషన్లు ఎలా అమలవుతాయి 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి, అప్పటివరకు వదిలి పెట్టే ప్రసక్తే లేదు. ఏం ఒరగ పెట్టారని పాలాభిషేకాలు చేస్తున్నారు.స్థానిక ఎన్నికలను వాయిదా వేయడానికే బిసిలకు రిజర్వేషన్ డ్రామా అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ......బిసిలకు రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదు అని ఆయన అన్నారు.కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో పేర్కొన్న ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు అని ఆయన గుర్తు చేశారు.బిసి ఉపకులాల వర్గీకరణ ఊసే లేదు అని తెలిపారు.ఎంబిసి లకు మంత్రి వర్గం ఏర్పాటు ఏమైంది అనిఅడిగారు.

బీసీ బిల్లు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఘరానా మోసం చేస్తుంది.అఖిలపక్షం పెట్టకుండా ఏకపక్షంగా చేయడం బీసీలను అన్యాయం చేయడమే అని ఆయన అన్నారు.బిల్లు ఆమోదం కోసం కేంద్రం వద్ద రేవంత్ ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదు అని ఆయన తెలిపారు.గతంలో రాజస్థాన్, కేరళ, బీహార్ లో ఇలాంటి జీఓలు ఇస్తే కోర్టుల్లో నిలబడలేదు అని ఆయన తెలిపారు.తొమ్మిదో షెడ్యూల్ లో పెట్టకుండా 70 శాతం రిజర్వేషన్లు ఎలా అమలవుతాయి? 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి, అప్పటివరకు వదిలి పెట్టే ప్రసక్తే లేదు అని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణలో 20 నెలలు గడుస్తున్నా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా బీసీలను మోసం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కేంద్ర ప్రభుత్వం చట్టం చేస్తే బీసీ రిజర్వేషన్ అమలవుతుందని రేవంత్ రెడ్డి కి కూడా తెలుసని, అయినారాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తో బీసీ రిజర్వేషన్లు ఎలా సాధ్యమన్నారు. తెలంగాణలో ఇప్పటికే 56 శాతం రిజర్వేషన్లు అమలులో వుంది. బీసీ డిక్లరేషన్ సభలో బిజెపి గానీ కేంద్ర ప్రభుత్వం పేరు ఎత్తకుండా..సుప్రీం కోర్టు గోడలు బద్దలు కొట్టి అయినా బీసీ రిజర్వేషన్లు తెస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం మీద నెట్టేస్తూ బీసీలను మోసం చేస్తుందన్నారు.తెలంగాణ బిసి ప్రజలు, బీసీ మేధావులు అన్నీ గమనిస్తున్నారు. బీసీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. ఎంబిసిలకు మంత్రిత్వ శాఖ కేటాయిస్తామని, బిసిలలో ఉప కులాలకు రిజర్వేషన్లు ఇస్తానని చెప్పిన కాంగ్రెస్ పార్టీ...ఇవి కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేదు కదా..ఇది చేయలేని రాష్ట్ర ప్రభుత్వం బీసీల పట్ల కపట నాటకం ఆడుతూ పాలాభిషేకాలు చేసుకోవడం ఎంతవరకు సబబమని విమర్శించారు. ఏం సాధించారని పాలాభిషేకాలు చేసుకుంటున్నారని, స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయడానికి రేవంత్ అమలుకు సాధ్యం కానీ విధంగా నడుచుకుంటూ బీసీ రిజర్వేషన్ల పేరుతో కాలయాపన చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ విమర్శించారు. విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, వెలుగురి వల్లపు రెడ్డి, మాజీ ఛైర్మన్ ముక్కమల్ల బాలయ్య,మాజీ వైస్ ఎంపీపీలో చింతపల్లి సుభాష్, ఆర్వపల్లి సరిత నరసింహ, గాజుల ఆంజనేయులు, మాధవరం జనార్దన్ రావు,నీల రవికుమార్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, రాయినబోయిన శ్రీను, బొడ్డుపల్లి మహేందర్, అరెకంటి రాములు, కేతావత్ శంకర్ నాయక్, యాదగిరి,సత్యనారాయణ,కడారి సైదులు,గోసుల శివ, కర్నాటి రవి,శిమర్ల కృష్ణ, రమావత్ తులసిరామ్, గుండాల వెంకట్, ఆడారపు హరికృష్ణమైనంపల్లి ప్రవీణ్,శ్రీశైలం, వడ్త్య గణేష్,నార్య నాయక్,తదితరులు ఉన్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com